VELTHURU TELUGU DAILY

వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ :బుధవారం 23.09.2026

సంపుటి : 09 సంచిక : 102, పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

ఎల్‌నినో తోనే కాదు.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనతోనే తెలంగాణకు ఈ దుర్గతి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

దళితులు, గిరిజనులకు భరోసా

- ప్రభుత్వ పథకాలు.. కార్యక్రమాల్లో పెద్దపీట
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ బాధితులకు సత్వర న్యాయం
- హైలెవెల్ కమిటీ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, ఎస్సీ ఎస్టీలపై అణిచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం–1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది.

▶ మిగతా10లో

జూరాల ఆయకట్టు రైతుల కోసం వెళ్తే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును అరెస్టు చేస్తారా ?..

- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్..

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావుతో పాటు ఆ పార్టీ నేతల ముందస్తు అరెస్ట్‌లను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. జూరాల ప్రాజెక్టును సందర్శించి, ఆయకట్టు రైతులను కలిసేందుకు వెళ్తున్న బీజేపీ నాయకులను గృహనిర్బంధం చేయడం, అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో నిజంగా ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా? లేక పోలీసులతో రాజ్యమేలుతున్నారా? అని బండి సంజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ పాలనను మించి ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అణచివేతలు, నిర్బంధాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. "ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా?" అని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పాత రోజులను తీసుకొస్తామనడమంటే.. ప్రజలకు ఎమర్జెన్సీ పాలనను మళ్లీ గుర్తు చేయడమేనా అని ఎద్దేవా చేశారు. తక్షణమే ఎన్.రామచంద్రరావుతో పాటు అరెస్ట్ చేసిన బీజేపీ నేతలందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జూరాల ఆయకట్టు రైతాంగ ప్రయోజనాలను కాపాడాలని, తక్షణమే జూరాల ఆయకట్టుకు

సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గతంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కూ పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా నిర్మాణాలు

- సమగ్ర ప్రణాళికతో విమానాశ్రయాల పనులు చేపట్టాలి...
- శాఖల మధ్య సమన్వయంతోనే పనులు వేగవంతం
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతికి ప్రతిరూపాలుగా ఉన్న కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి దేవాలయం శిల్ప, వాస్తు కళను పరిశీలించి, అవి ప్రతిబింబించేలా నిర్మాణాలు చేపట్టాలని సీఎం సూచించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణాలపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు.

రిమ్స్‌లో అగ్ని ప్రమాదం.. సహాయక చర్యలను పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే పాయల్ శంకర్

- ఎస్ఎన్‌సీయూలోని శిశువులను సురక్షితంగా తరలింపు.. పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిరంతరం మానిటరింగ్ చేయాలని వైద్యులకు ఆదేశాలు

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

హైదరాబాద్ లో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

- అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిపై సమీక్ష
- వాటర్ లాగింగ్, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్ర మత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

దళితుల ఆత్మగౌరవానికి ప్రతిక ప్రజా ప్రభుత్వం

- దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగితే సహించం
- ట్రాసిటీస్ చట్టం అమలుపై సీఎం అధ్యక్షతన తొలిసారి ఉన్నతస్థాయి సమీక్ష
- 7,563 కేసులు.. బాధితులకు పరిహారం
- ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు 31 శాతం.. ఎస్టీలకు 17 శాతం
- 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు ఇచ్చిన ఘనత ఇంది రాగాంధీదే
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

దళితులు, గిరిజనుల ఆత్మగౌరవం, సమానత్వం, హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి

లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం–1989 అమలుపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన తొలిసారిగా రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం నిదర్శనమని తెలిపారు.

కొత్తపేటలో 33 అడుగుల బాపూజీ విగ్రహ ప్రారంభోత్సవానికి సీఎం ఆహ్వానం

- నవంబర్‌లో ప్రారంభోత్సవం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచన

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

కొత్తపేట సెంటర్‌లో ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 33 అడుగుల భారీ కాంస్య బాపూజీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం సచివాలయంలో పద్మశాలి ప్రముఖులతో జరిగిన సమావేశంలో విగ్రహ ప్రారంభోత్సవానికి ముఖ్య మంత్రిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నవంబ ర్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని సీఎం సూచించినట్లు పద్మశాలి నాయకులు తెలిపారు.

చేనేత సమస్యలపై సీఎంకు వినతి

ఈ సమావేశంలో అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేనేత సహకార సంఘాలు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. చేనేత

సహకార రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని నాయకులు కోరారు.

▶ మిగతా 10లో

జూరాలపై రాజకీయ రాద్ధాంతం కాదు.. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం- మంత్రి వాకిటి శ్రీహరి

- నీటి పరిస్థితిపై వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు: మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 22,:

జూరాల ప్రాజెక్టు నీటి విడుదల అంశాన్ని బీఆర్ఎస్ నాయకులు రాజకీయంగా వాడుకుంటూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి విమర్శించారు. నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, భవిష్యత్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం శాస్త్రీయంగా, బాధ్యతాయుతంగా నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు.జూరాల నీటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ఉద్దేశాలతో చేస్తున్నవేనని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం, దక్షిణ భారతదేశంలోని వర్షపాత పరిస్థితులు, కర్ణాటక నుంచి వచ్చే ప్రవాహం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని నీటి నిర్వహణ చేస్తున్నామని

చెప్పారు."రైతులకు నీరు ఇవ్వడం మా బాధ్యత. అదే సమయంలో ప్రజల తాగునీటి అవసరాలను కూడా రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రస్తుతం ఉన్న నీటినంతా ఒక్కసారిగా విడుదల చేసి రాబోయే నెలల్లో తాగునీటి కోసం ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టడం బాధ్యతాయుతమైన ప్రభుత్వ విధానం కాదు" అని మంత్రి స్పష్టం చేశారు.

కర్ణాటక ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు

జూరాలకు నీటి ప్రవాహం పెంచే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు, ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజాప్రతినిధులు కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి తెలిపారు.

▶ మిగతా2లో

ఆదిలాబాద్ రిమ్స్ లో ముగ్గురు పసికందుల మృతి పై విచారం వ్యక్తం చేసిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- రిమ్స్ ఘటనపై ప్రభుత్వం తక్షణమే కమిటీ వేసి, సమగ్ర విచారణ జరపాలి
- అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు పసికందు కుటుంబాలకు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

ఆదిలాబాద్ రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు పసికందులు ప్రాణాలు కోల్పోవడం ఈ విషాద ఘటనపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు పేద మధ్య తరగతి ప్రజలకు ప్రాణదారంగా ఉండాలని ప్రభుత్వం సిబ్బంది నిర్లక్ష్యంతో ఇలాంటి ఘటనలు జరగడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే కమిటీ వేసి న్యాయవిచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు పసికందు కుటుంబాలకు ఎలేటి మహేశ్వర్ రెడ్డి గారు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ప్రమాదంలో మరణించిన ముగ్గురు కుటుంబాలను ఒక్కొక్కరికి రూ. 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

కృష్ణా జలాలు విడుదల చేయాలని కర్ణాటక సీఎంకు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేల విజ్ఞప్తి

- 5,000 క్యూసెక్కుల నీటిని నెల రోజుల పాటు విడుదల చేయాలి
- జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఆయకట్టు పంటలను కాపాడేందుకే భేటీ
- మంత్రులు చేసిన విజ్ఞప్తికి కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు.
- తెలంగాణ రైతులకు లాభం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

దక్షిణ తెలంగాణలోని రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కృష్ణా నది నుంచి సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డిల బృందం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో భేటీ అయ్యింది. ప్రస్తుతం జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు కీలక దశలో ఉన్నందున, వాటిని కాపాడేందుకు కర్ణాటక నుంచి కృష్ణా జలాలను విడుదల చేయాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ దృష్టికి తెలంగాణ ప్రతినిధి బృందం తీసుకెళ్లింది.

ఎల్‌నినో తోనే కాదు.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనతోనే తెలంగాణకు ఈ దుర్గతి

- ఆకాశంలో ఎల్‌నినో వర్షాలను తగ్గిస్తే.. భూమిపై బీఆర్ఎస్ నీటి నిల్వలను లేకుండా చేసింది
- జూరాల నుంచి చేపట్టాల్సిన పాలమూరు–రంగారెడ్డిని శ్రీశైలానికి మార్చి పాలమూరు గొంతు కోశారు
- తక్కువ ఖర్చుతో పూర్తయ్యే పథకాన్ని భారీ ఎత్తిపోతల ప్రాజెక్టుగా మార్చారు
- అంచనాలు పెరిగాయి.. కమిషన్లు పెరిగాయి.. కానీ రైతు పొలానికి నీరు చేరలేదు
- రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఒక్క పెండింగ్ ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు
- ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు.. తెలంగాణకు 299 టీఎంసీలు చాలంటూ సంతకాలు
- చేసినవారే ఇప్పుడు జలహక్కులపై మొసలి కన్నీరు కారుస్తున్నారు
- జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ పూర్తి
- నారాయణపూర్ నుంచి జూరాలకు నీరు విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వానికి విజ్ఞప్తి
- కెప్టెన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఇబ్బందులకు ఎల్‌నినో ప్రభావం ఒక్కటే కారణం కాదని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన ప్రణాళికా లోపాలు, అసమర్థ నిర్ణయాలు, ప్రాజెక్టుల అంచనాల పెంపు, పెండింగ్ పథకాల నిర్లక్ష్యం కూడా అంతే కారణమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఈ రోజు తనను కలిసిన విలేకరులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాష్ట్రంలో నెలకొన్న నీటి పరిస్థితి, గత ప్రభుత్వ వైఫల్యాలు, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గడం ప్రకృతి పరిణామమైతే, పదేళ్లపాటు అధికారంలో ఉండి వర్షపు నీటిని నిల్వ చేసుకునే వ్యవస్థలను నిర్మించకపోవడం బీఆర్ఎస్ పాలకుల వైఫల్యమని అన్నారు. ప్రకృతి తెచ్చిన వర్షాభావాన్ని ప్రజలకు తీవ్రమైన నీటి సంక్షోభంగా మార్చింది గత పాలకుల దూరదృష్టిలేమేనని ధ్వజమెత్తారు."ఎల్‌నినో ఆకాశంలో వర్షాలను తగ్గించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం భూమిపై నీటిని నిల్వ చేసుకునే అవకాశాలను నాశనం చేసింది. ప్రకృతి కరువును తీసుకొస్తే.. బీఆర్ఎస్ అసమర్థ పాలన దానిని రైతుల పాలిట మహా సంక్షోభంగా మార్చింది" అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

జూరాల నుంచి చేపట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మొదట రూపొందించిన విధంగా జూరాల నుంచి చేపట్టి ఉంటే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న ఈ స్థాయి నీటి సంక్షోభం వచ్చేది కాదని మంత్రి స్పష్టం చేశారు.జూరాల రెండు తీరాలూ తెలంగాణ భూభాగంలోనే ఉన్నాయని, అక్కడి నుంచి ప్రాజెక్టును చేపడితే నీటి వనరు, ఎత్తిపోతల వ్యవస్థ, రిజర్వాయర్లు, పంపిణీ వ్యవస్థ మొత్తం తెలంగాణ నియంత్రణలోనే ఉండేదన్నారు.జూరాలకు వచ్చే వరద ప్రవాహం, నీటి లభ్యత, వరద కొనసాగే రోజులపై జాతీయస్థాయి ప్రతిష్ఠాత్మక సంస్థలతో హైడ్రాలజీ అధ్యయనాలు కూడా నిర్వహించారని చెప్పారు.సుమారు 70 టీఎంసీల నీటిని వినియోగించుకునే విధంగా దశలవారీ ప్రణాళిక, ప్రాజెక్టు రూపకల్పన సిద్ధమైందన్నారు. జూరాల పరిసరాల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిజర్వాయర్లు నిర్మించి ఉంటే వరద కాలంలో వచ్చే నీటిని నిల్వ చేసి, వర్షాభావ పరిస్థితుల్లో పాలమూరు రైతాంగానికి అందించగలిగేవారమన్నారు."జూరాల నుంచి ప్రాజెక్టు మొదలై ఉంటే వరద వచ్చినప్పుడు నీటిని పట్టుకునేవాళ్లం.. కరువు వచ్చినప్పుడు రైతుకు అందించేవాళ్లం. కానీ బీఆర్ఎస్ పాలకులు జూరాలను వదిలేసి పాలమూరు రైతును ఆకాశం వైపు చూసేలా చేశారు" అని మండిపడ్డారు.

ఇటు జూరాల.. అటు శ్రీశైలం

జూరాల తెలంగాణకు అందుబాటులో ఉన్న నీటి వనరైతే, శ్రీశైలం తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి నీటి వనరని ఉత్తమ్ వివరించారు.శ్రీశైలంలో నీటి లభ్యత ఎగువ నుంచి వచ్చే ప్రవాహాలు, విద్యుదుత్పత్తి, రెండు రాష్ట్రాల అవసరాలు, ఇతర ప్రాజెక్టుల వినియోగంపై ఆధారపడి ఉంటుందన్నారు. శ్రీశైలం జలాశయంలో అవసరమైన నీటిమట్టం నమోదైన తర్వాతే పాలమూరు–రంగారెడ్డి మోటార్లను నడపగల పరిస్థితి ఉందన్నారు.అదే జూరాల వద్ద ప్రాజెక్టును కొనసాగించి ఉంటే వరద ప్రవాహాన్ని అందుబాటులోకి వచ్చినప్పుడే ఒడిసిపట్టి సమీప రిజర్వాయర్లలో నిల్వ చేసుకునే అవకాశం ఉండేదని పేర్కొన్నారు."అటు శ్రీశైలంలో నీటి కోసం ఎదురుచూపులు.. ఇటు జూరాల నుంచి దిగువకు వెళ్లిపోయే వరద జలాలు—ఈ రెండింటి మధ్య పాలమూరు రైతును నిలబెట్టిన పాపం బీఆర్ఎస్ పాలకులదే" అని ఉత్తమ్ ధ్వజమెత్తారు.

జూరాలైతే తక్కువ వ్యయం.. శ్రీశైలంతో శాశ్వత విద్యుత్ భారం

జూరాల నుంచి పాలమూరు–రంగారెడ్డి పథకాన్ని చేపట్టి ఉంటే నీటిని ఎత్తిపోసే ఎత్తు, నిర్మాణ వ్యయం, విద్యుత్ అవసరం, నిర్వహణ భారం తక్కువగా ఉండేదని మంత్రి తెలిపారు. ప్రాజెక్టును శ్రీశైలానికి మార్చడంతో నీటిని మరింత ఎత్తుకు పంపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.దీనివల్ల భారీ సామర్థ్యం కలిగిన పంపులు, పంప్‌హౌస్‌లు, విద్యుత్ వ్యవస్థలు అవసరమయ్యాయని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరగడమే కాకుండా, ప్రతి ఏటా విద్యుత్, నిర్వహణ రూపంలో తెలంగాణపై శాశ్వత ఆర్థిక భారం పడేలా చేశారని విమర్శించారు."జూరాలను వదిలి శ్రీశైలానికి మార్చడం వల్ల ఒక్కసారి ప్రాజెక్టు వ్యయమే పెరగలేదు. నీటిని ఎత్తిపోసిన ప్రతిసారీ తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్ బిల్లు కూడా పెరిగింది. బీఆర్ఎస్ తీసుకున్న ఒక్క తప్పుడు నిర్ణయం తరతరాలపై ఆర్థిక భారం మోపింది" అని పేర్కొన్నారు.జూరాల నుంచి తక్కువ వ్యయంతో పూర్తయ్యే ప్రాజెక్టును శ్రీశైలానికి మార్చడం వెనుక ప్రజాప్రయోజనం లేదని ఉత్తమ్ ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయాన్ని పెంచితే కమిషన్లు పెరుగుతాయనే కక్కుర్తితోనే నీటి వనరును మార్చారని విమర్శించారు.తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చినట్లుగానే, పాలమూరు–రంగారెడ్డి పథకాన్ని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి తెలంగాణపై భారీ ఆర్థిక భారం మోపారని అన్నారు."ప్రాజెక్టులను ప్రజల దాహం తీర్చే సాధనాలుగా కాకుండా తమ ధనదాహం తీర్చుకునే మార్గాలుగా చూశారు. మోటార్లతో నీటిని ఎత్తే ముందు ప్రాజెక్టుల అంచనాలను ఎత్తిపోశారు. ఎక్కువ అంచనా—ఎక్కువ కమిషన్ అన్నదే వారి నీటిపారుదల విధానంగా మారింది" అని తీవ్రంగా విమర్శించారు.

రూ.55 వేల కోట్ల డీపీఆర్‌ను దాచిపెట్టి అబద్ధాలు

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును తాము రూ.28 వేల కోట్లతో పూర్తి చేశామని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారని, అది పూర్తిగా అవాస్తవమని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కేంద్ర జల సంఘానికి సమర్పించిన డీపీఆర్ విలువ సుమారు రూ.55 వేల కోట్లుగా ఉందని తెలిపారు.ఆ డీపీఆర్‌లోనే పూర్తిస్థాయి పంపిణీ కాలువలు, భూసేకరణ, ఇతర అనుబంధ పనులు లేవన్నారు. వాటన్నింటినీ కలిపితే ప్రాజెక్టును సంపూర్ణంగా పూర్తి చేయడానికి రూ.70 వేల కోట్ల నుంచి రూ.80 వేల కోట్ల వరకు అవసరమవుతుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం సుమారు రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ ప్రాజెక్టులో మూడో వంతు పని కూడా పూర్తి కాలేదని విమర్శించారు."రూ.27 వేల కోట్లు ఖర్చు చేశారు. కానీ రైతు పొలానికి ఒక్క చుక్క నీరు అందించే సంపూర్ణ వ్యవస్థను నిర్మించలేదు. డబ్బు పారింది.. అంచనాలు పెరిగాయి.. కమిషన్లు చేతులు మారాయి.. కానీ కాలువల్లో నీరు మాత్రం పారలేదు" అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు

2014 జూన్ 2 నాటికే కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, రాజీవ్ భీమా ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ వరకు అధికారంలో కొనసాగి, నీటిపారుదల రంగంపై రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్క పెండింగ్ ప్రాజెక్టునూ సంపూర్ణంగా పూర్తి చేయలేదని విమర్శించారు.జూరాల వద్ద అవసరమైన నిల్వ జలాశయాలను నిర్మించి, ఈ నాలుగు ప్రాజెక్టులను అనుసంధానం చేసి ఉంటే వరద జలాలను సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉండేదన్నారు. కానీ పదేళ్లపాటు అటువంటి దూరదృష్టితో కూడిన ఒక్క శాశ్వత చర్య కూడా తీసుకోలేదని మండిపడ్డారు."రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం.. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేకపోయింది. అంత డబ్బు ఖర్చు చేసి రైతుకు నీరు ఇవ్వలేని వారు ఇప్పుడు నీటి కోసం ఆందోళనలు చేయడం రాజకీయ దివాలాకోరుతనం" అని అన్నారు.

తెలంగాణ వాటాను కాగితాలపైనే కుదించినవారెవరు?

కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లిఖిత పూర్వకంగా అంగీకరించి, సంతకాలు చేసి మరీ ఒప్పందం కుదుర్చుకున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటా కోసం పోరాడాల్సిన ప్రభుత్వం అప్పట్లో తాత్కాలిక కేటాయింపులకే తలొగ్గిందన్నారు."తెలంగాణ వాటాను కాగితాలపై కుదించి సంతకాలు పెట్టింది మీరు. జూరాల నీటి వనరును వదిలింది మీరు. రిజర్వాయర్లు నిర్మించనిదీ మీరు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయనిదీ మీరు. ఇప్పుడు జలహక్కుల పేరుతో మొసలి కన్నీరు కారుస్తున్నదీ మీరే" అని బీఆర్ఎస్ నేతలను నిలదీశారు.పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంపు, రాయలసీమ ఎత్తిపోతల పథకం వంటి పరిణామాలు బీఆర్ఎస్ పాలనలోనే చోటుచేసుకున్నాయని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించడంలో విఫలమైన వారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

కృష్ణా జలాల వినియోగంలో కాంగ్రెస్‌దే రికార్డు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కృష్ణా నది జలాలను అత్యధికంగా వినియోగించుకున్నామని ఉత్తమ్ వెల్లడించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 280.7 టీఎంసీల నీటిని వినియోగించి అత్యధిక వినియోగాన్ని నమోదు చేశామని చెప్పారు.కృష్ణా బేసిన్‌లో సాగు విస్తీర్ణం, వరి పంట, ధాన్యం సేకరణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గణనీయమైన పురోగతి నమోదైందన్నారు."మేము నీటి గురించి నినాదాలు చేయడం లేదు—నీటిని వినియోగించి చూపిస్తున్నాం. వారు ప్రచారం కోసం ప్రాజెక్టులు కట్టారు. మేము రైతు పొలానికి నీరు చేరేలా వ్యవస్థలను పూర్తి చేస్తున్నాం" అని స్పష్టం చేశారు.

ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి నల్లగొండకు న్యాయం

ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని గత ప్రభుత్వం పదేళ్లపాటు నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. ఈ సొరంగం పూర్తయి ఉంటే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఇబ్బందులు చాలావరకు తగ్గేవన్నారు. జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతామని ఆయన చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ పనులను అత్యంత ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. ఈ సొరంగం పూర్తయితే శ్రీశైలం జలాశయంలో పోతిరెడ్డిపాడు కంటే తక్కువ నీటిమట్టం నుంచే తెలంగాణకు నీటిని తీసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు.

రైతులను కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు

ప్రస్తుత నీటి కొరత నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోందని ఉత్తమ్ తెలిపారు. కర్ణాటక నుంచి కొంత నీటిని విడుదల చేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని, సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు."ప్రకృతి పరీక్ష పెడితే రైతుకు అండగా నిలబడటం మా బాధ్యత. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ఏర్పడిన గాయాలను కూడా మేమే మాన్పుతున్నాం. తెలంగాణ రైతును కాపాడేందుకు అవసరమైన ప్రతి చర్య తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్‌కు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూటి ప్రశ్నలు సంధించారు.

- "జూరాలను ఎందుకు వదిలారు?"
- "వరద జలాలను నిల్వ చేసేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిజర్వాయర్లు ఎందుకు నిర్మించలేదు?"
- "రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి ఒక్క పెండింగ్ ప్రాజెక్టునూ ఎందుకు పూర్తి చేయలేదు?"
- "తెలంగాణకు 299 టీఎంసీలు చాలంటూ ఎందుకు సంతకాలు చేశారు?"
- "రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా పాలమూరు–రంగారెడ్డి నుంచి ఒక్క ఎకరానికి కూడా ఎందుకు నీరు ఇవ్వలేకపోయారు?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా బీఆర్ఎస్ నేతలు ఆందోళనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఉత్తమ్ మండిపడ్డారు."ఎల్‌నినో వర్షాలను తగ్గించింది—బీఆర్ఎస్ పాలన తెలంగాణ నీటి భద్రతను నాశనం చేసిందన్నారు. జూరాలను వదిలారు.. పాలమూరును ఎండబెట్టారు. అంచనాలు పెంచారు.. కమిషన్లు దండుకున్నారు. పదేళ్లు పాలించి ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. అందుకే తెలంగాణకు నేడు ఈ దుర్గతి" అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు.

పంటల రక్షణకు కర్ణాటకను నీరు కోరాం

జూరాల వ్యవస్థపై ఆధారపడిన రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందించేందుకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్నీ పరిశీలిస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు.ప్రస్తుతం జలాశయాల్లో పరిమితంగానే నీరు అందుబాటులో ఉన్నందున దానిని అత్యంత జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. సాగునీటి కోసం విడుదల చేసే ప్రతి నీటి చుక్కను లెక్కగట్టడంతోపాటు, రాబోయే నెలల్లో ప్రజల తాగునీటి అవసరాలకు సరిపడా నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు."నిలిచిన పంటలను కాపాడటం ఎంత ముఖ్యమో, రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడటం కూడా అంతే ముఖ్యం. అందుకే అందుబాటులో ఉన్న నీటిని అత్యంత ఆచితూచి వినియోగిస్తున్నాం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

నారాయణపూర్ నుంచి జూరాలకు అదనపు ప్రవాహాలపై దృష్టి

నారాయణపూర్ జలాశయం నుంచి నీటిని విడుదల చేస్తే ఎగువ కృష్ణా ద్వారా జూరాలకు అదనపు ప్రవాహాలు చేరుతాయని మంత్రి చెప్పారు. ఆ నీటిని అత్యవసరంగా అవసరమైన ప్రాంతాలకు అందించి, పంటలు దెబ్బతినకుండా కాపాడేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నామని, అక్కడి నీటి లభ్యతపై స్పష్టత వచ్చిన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

తెలంగాణలో నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి

ప్రస్తుత పరిస్థితి తెలంగాణలోని కృష్ణా ఎగువ ప్రాంతంలో మరిన్ని నీటి నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని మరోసారి స్పష్టం చేసిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వరదలు వచ్చినప్పుడు నీటిని ఒడిసిపట్టి, వర్షాభావ పరిస్థితుల్లో రైతులను ఆదుకునే విధంగా జలాశయాలు, ఇతర నిల్వ వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు."రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని మార్గాల్లో ప్రయత్నిస్తోంది. కర్ణాటక నుంచి నీటిని కోరడంతోపాటు జూరాలకు అందుబాటులోకి వచ్చే ప్రతి నీటి చుక్కను సమర్థంగా వినియోగిస్తాం. రైతులు నష్టపోకుండా సాధ్యమైన ప్రతి చర్య తీసుకుంటాం" అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు.

జూరాలపై రాజకీయ రాద్ధాంతం కాదు.. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం-మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 22,:

"ఫ్లో ప్రారంభమైన వెంటనే రైతులకు అవసరమైన నీటిని దశలవారీగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని భరోసా ఇచ్చారు.రైతులకు వాస్తవ పరిస్థితిని వివరించి సంయమనం పాటించాలని ప్రభుత్వం కోరుతుంటే, బీఆర్ఎస్ నాయకులు కావాలనే రైతులను రెచ్చగొడుతున్నారని శ్రీహరి ఆరోపించారు.

జూరాలపై భయాందోళనలు సృష్టించడం ఎందుకు?

జూరాల డ్యామ్‌కు ప్రమాదం ఉందని, గేట్లు ఎత్తిపోతాయని, డ్యామ్ కింద ఉన్న గ్రామాలకు ముప్పు ఉందని ప్రజల్లో భయాందోళనలు సృష్టించే విధంగా మాట్లాడటం సరికాదని మంత్రి అన్నారు.జూరాల ప్రాజెక్టు గతంలో భారీ వరద ప్రవాహాలను ఎదుర్కొన్న ప్రాజెక్టు అని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు నీటి నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు."డ్యామ్ భద్రతపై ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ప్రజలను భయపెట్టడం కాదు.. వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించడం మా బాధ్యత" అన్నారు.

ఒక్కొక్కరు ఒక్కో నీటి లెక్క చెబుతున్నారు-మంత్రి వాకిటి శ్రీహరి

జూరాలలో ఉన్న నీటి నిల్వల విషయంలో బీఆర్ఎస్ నాయకులే ఒక్కొక్కరు ఒక్కో సంఖ్య చెబుతున్నారని మంత్రి విమర్శించారు."జూరాలలో ప్రస్తుతం ఎంత నీరు ఉంది? అందులో తాగునీటి అవసరాలకు ఎంత కేటాయించాలి? సాగునీటికి ఎంత అందుబాటులో ఉంది? సెప్టెంబర్ నుంచి వచ్చే వేసవి వరకు పాలమూరు ప్రాంతానికి ఎంత నీరు అవసరం?" అనే ప్రశ్నలకు స్పష్టమైన లెక్కలతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నాగర్‌కర్నూల్, దేవరకద్ర, గద్వాల, కొల్లాపూర్, నారాయణపేట తదితర ప్రాంతాల్లో తాగునీటి అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు."నీటి విషయంలో రాజకీయ ప్రకటనలు కాదు.. లెక్కలు మాట్లాడాలి. రికార్డులు మాట్లాడాలి. వాస్తవాలు మాట్లాడాలి" అని శ్రీహరి అన్నారు.

బీఆర్ఎస్ పాలనలో రైతుల పరిస్థితి గుర్తుందా?-మంత్రి వాకిటి శ్రీహరి

రైతులపై ఇప్పుడు అకస్మాత్తుగా ప్రేమ పుట్టినట్లు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందని మంత్రి అన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పాలమూరు రైతులు నీటి కోసం ఆందోళనలు చేసిన సందర్భాలను గుర్తు చేశారు."అప్పుడు నీటి లభ్యత తక్కువగా ఉందని, పరిస్థితిని అర్థం చేసుకోవాలని రైతులకు చెప్పినవారే ఇప్పుడు అదే పరిస్థితిని రాజకీయంగా ఉపయోగించుకోవడం ఎందుకు?" అని ప్రశ్నించారు."రైతు సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. ఏదైనా లోపం ఉంటే సూచించాలి. అవసరమైతే సహకరించాలి. కానీ రైతుల అవసరాన్ని రాజకీయ అవకాశంగా మార్చుకుని భయాందోళనలు సృష్టించడం సరికాదు" అన్నారు.

గత నీటి నిర్ణయాలపై బీఆర్ఎస్ సమాధానం చెప్పాలి-మంత్రి వాకిటి శ్రీహరి

కృష్ణా జలాల వినియోగం, కేటాయింపులకు సంబంధించి గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలపై కూడా బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.2015లో కృష్ణా జలాల వినియోగానికి సంబంధించి అప్పటి ప్రభుత్వాల మధ్య జరిగిన చర్చలు, ప్రతిపాదనలు, ఒప్పందాలు, అధికారిక పత్రాలపై బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపారు."ఎవరు ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకున్నారు? ఎవరు ఏ పత్రాలపై సంతకాలు చేశారు? తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఎవరి వైఖరి ఏమిటి? అన్నది రికార్డులతో ప్రజల ముందుంచుదాం. లెక్కలతో మాట్లాడుదాం" అని శ్రీహరి అన్నారు.గత నిర్ణయాలను పక్కనపెట్టి ఇప్పుడు రైతుల కోసం తామే పోరాడుతున్నట్లు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు.

జూరాల నిర్మాణ చరిత్రను తెలుసుకుని మాట్లాడాలి

జూరాల ప్రాజెక్టు చరిత్ర గురించి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి అన్నారు.జూరాల ప్రాజెక్టు నిర్మాణం, దాని గేట్లు, మట్టి కట్టలు, ప్రాజెక్టు సామర్థ్యం, గతంలో వచ్చిన వరద ప్రవాహాలు వంటి అంశాలపై పూర్తి అవగాహనతో మాట్లాడాలని సూచించారు."జూరాల గురించి మాట్లాడే ముందు జూరాల చరిత్ర తెలుసుకోండి. ప్రాజెక్టు నిర్మాణం నుంచి ఇప్పటివరకు దాని పనితీరు, వరదల సమయంలో నీటి నిర్వహణ ఎలా జరిగిందో తెలుసుకోండి. ఆ తర్వాత రాజకీయాలు చేయండి" అని అన్నారు.

కాంగ్రెస్‌కు రైతు ప్రయోజనాలే ప్రాధాన్యం

జూరాల, నాగార్జునసాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్రను మంత్రి గుర్తు చేశారు.రైతు ప్రయోజనాలను కేంద్రంగా చేసుకుని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు."రైతును కాపాడటం మా ప్రభుత్వ బాధ్యత. రైతు పంటను కాపాడటం మా లక్ష్యం. పాలమూరు రైతుకు అన్యాయం జరగకుండా చూడటం మా బాధ్యత" అని స్పష్టం చేశారు.ప్రస్తుతం నీటి లభ్యత, రాబోయే ప్రవాహాలు, తాగునీటి అవసరాలు, సాగునీటి అవసరాలు అన్నింటినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు.

నాయకత్వం అంటే ప్రజలను భయపెట్టడం కాదు

ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులపై నోటికొచ్చినట్లు మాట్లాడటం నాయకత్వం కాదని మంత్రి అన్నారు.

"ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం నాయకత్వం. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడటం నాయకత్వం. రైతు సమస్యకు పరిష్కారం చూపించడం నాయకత్వం. ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం నాయకత్వం కాదు" అని పేర్కొన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా రాజకీయ రాద్ధాంతాన్ని పక్కనపెట్టి రైతులకు ఉపయోగపడే సూచనలు చేయాలని సూచించారు."రైతులను రెచ్చగొట్టడం కాదు.. రైతులకు భరోసా ఇవ్వాలి. నీళ్లపై రాజకీయాలు కాదు.. నీటికి శాశ్వత పరిష్కారం కోసం పనిచేయాలి. జూరాలపై భయాందోళనలు కాదు.. వాస్తవ పరిస్థితులపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలి" అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.పాలమూరు రైతుల ప్రయోజనాల విషయంలో ప్రజా ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గదని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ రైతులకు అవసరమైన సాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

ప్రెస్ క్లబ్ గణనాధుని చెంతన అన్నదానం

● హాజరైన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:
హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో కొలువుదీరిన ఏకదంతుని చెంతన అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పర్యావరణహితంగా ఏర్పాటు చేసిన గణనాధుని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మాజీ మంత్రి దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఆర్టిఏ జాయింట్ కమిషనర్ వెంకటరమణ, ఆర్టిఓ కృష్ణయ్య, ఖైరతాబాద్ సీఐ వెంకటరెడ్డిలు దర్శించుకుని గౌరీ తనయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రాజేష్, ట్రెజరర్ రమేష్ వైట్ల, జాయింట్ సెక్రటరీలు హరి ప్రసాద్, బాబురావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలక మండలి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ లో ప్రతి ఏడాది గణేష్ ఉత్సవాలతో పాటు అన్ని రకాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. సుమారు 600 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఈసీ సభ్యులు అమిత్ బట్, శ్రీనివాస్ రెడ్డి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలు విడుదల చేయాలని కర్ణాటక సీఎంకు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేల విజ్ఞప్తి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:
ఈ నాలుగు సాగునీటి పథకాల కింద దాదాపు 5.5 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని, ఈ ప్రాంతాల్లో వేలాది రైతు కుటుంబాలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నాయని వివరించారు. ప్రస్తుత దశలో నీటి కొరత ఏర్పడితే పంట దిగుబడులతో పాటు రైతుల ఆదాయం, జీవనోపాధిపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.5,000 క్యూసెక్కులు.. ఒక నెల పాటు ప్రస్తుత పంటలను కాపాడేందుకు కృష్ణా నది నుంచి 5,000 క్యూసెక్కుల నీటిని నిరంతరాయంగా ఒక నెల రోజుల పాటు విడుదల చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను మంత్రులు, ఎమ్మెల్యేల బృందం కోరింది. ఈ నీటితో కీలక దశలో ఉన్న పంటలకు సకాలంలో సాగునీరు అందించి రైతులను ఆదుకోవచ్చని వివరించింది. మిగిలిన రుతుపవన కాలంలో కృష్ణా పరివాహక ప్రాంతంలో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రస్తుతం నియంత్రిత పద్ధతిలో నీటిని విడుదల చేస్తే అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని ప్రతినిధి బృందం వివరించింది.రైతుల పంటలు, వారి జీవనోపాధిని కాపాడటమే ప్రధాన లక్ష్యంగా కర్ణాటక ముఖ్యమంత్రితో ఈ భేటీ జరిగింది.

పొరుగు రాష్ట్రాల మధ్య సహకార స్ఫూర్తితో కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు కోరారు.

పి ఎం శ్రీ చేగుంట విద్యార్థులు క్షేత్ర పర్యటన

చేగుంట వెలుతురు సెప్టెంబర్ 22:
చేగుంట మండల కేంద్రంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట ఏడవ తరగతి విద్యార్థులను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు చల్లా లక్ష్మణ్ ఏడవ తరగతి సాంఘిక శాస్త్రంలోని ఏడవ పాఠం అయినటువంటి పేపర్ తయారీ గురించి ప్రత్యక్ష అనుభవం కలిగించడానికి, విద్యార్థులను పొలంపల్లి వద్ద ఉన్న డేకర్ పేపర్ మిల్లు ను సందర్శించడం జరిగింది. అక్కడ సిబ్బంది పేపర్ ముడి పదార్థము, పేపర్ తయారి లో వివిధ దశలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ క్షేత్రస్థాయి పర్యటన వలన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీ. రాధ, సిఆర్పి పులి రమేష్, పేపర్ మిల్ సిబ్బంది పవన్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట ఎస్ఐ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ వంగాల అవినాష్..

రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 22:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ఎస్సై గా బాధ్యతలు నిర్వహిస్తున్న సతీష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కక్కిరేణి గ్రామపంచాయతీ 10 వ వార్డు మెంబర్ రంగమ్మ గూడెం (ఏకగ్రీవంగా ఎన్నికైన) వంగాల అవినాష్. (BA.MCJ. LLB.)

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ఎస్ఎన్‌సీయూ వార్డులో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:
ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ఎస్ఎన్‌సీయూ వార్డులో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ఘటనకు దారితీసిన కారణాలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ఆసుపత్రుల్లో భద్రతా చర్యలను పటిష్టం చేయాలని సీఎం ఆదేశించారు.

Government of India

డాక్టర్ గారూ,
నాకు వెంటనే వైద్యం మొదలు పెట్టండి.
ఖర్చు గురించి మీరు ఆలోచించవద్దు.

ఎందుకంటే, ఇపుడు మనకు ఆయుష్మాన్ భారత్ అనే పెద్ద భరోసా ఉంది.

- రూ.5 లక్షల వరకూ అవసరం ఉన్న 60 కోట్లకు పైగా ప్రజలకు ఉచిత చికిత్స లభించింది.
- 70 ఏళ్లకు పైబడిన 6 కోట్ల మంది వయోవృద్ధులకు ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భీమా లభిస్తోంది.
- లబ్దిదారులకు రూ.2 లక్షల కోట్లకు పైగా ప్రత్యక్షంగా ఆదా అయింది.
- 13 కోట్లకు పై ఆసుపత్రి అడ్మిషన్లు జరిగాయి

దేశవ్యాప్తంగా 38,000 కంటే ఎక్కువ ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

1.86 లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో 60కి పైగా పరీక్షలు, 150కి పైగా మందులు ఉచితం.

మీ సొంత రాష్ట్రంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో లభించే చికిత్సా సౌకర్యాలను కూడా లబ్దిదారులు పొందడానికి అవకాశం ఉంది.

క్యాన్సర్, గుండెజబ్బులు వంటి ప్రమాదకరమైన వ్యాధులతోపాటు అవయవ మార్పిడి చేయాల్సిన పరిస్థితి వచ్చినా... వంద శాతం ఆరోగ్య బీమా.

CBC 17180/13/0009/2627

మీకు అర్హత ఉందో లేదో సరిచూసుకోండి: ఆయుష్మాన్ యాప్। beneficiary.nha.gov.in-టోల్ ఫ్రీ: 14555

కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి నివాసంలో పెజావర్ పీఠాధిపతి శ్రీశ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ పాదపూజ

- హాజరైన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు
- నామకరణం నుంచే సంస్కారం.. రామమందిరం నుంచి రామరాజ్యం వరకు మన పయనం: శ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ
- రామభక్తే.. దేశభక్తి అని వెల్లడి

న్యూఢిల్లీ వెలుతురు 22 సెప్టెంబర్, :

పెజావర్ మఠం పీఠాధిపతి శ్రీశ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ పాదపూజ కార్యక్రమం ఇవాళ న్యూఢిల్లీలోని కేంద్రమంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారి నివాసంలో భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి శ్రీ సీపీ రాధాకృష్ణన్, కేంద్ర సహాయ మంత్రులు శ్రీ బండి సంజయ్ కుమార్, శ్రీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మతో పాటుగా వివిధ శాఖ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రముఖులు పాల్గొన్నారు. స్వామీజీకి పాదపూజ

నిర్వహించి ఆశీస్సులు స్వీకరించారు.అనంతరం, అనుగ్రహ భాషణం చేసిన శ్రీశ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ.. పిల్లలకు సంస్కారాలను నామకరణం నుంచే అందించడం ప్రారంభించాలని, భారతీయ సంస్కృతి మూలాలను కొత్త తరానికి చేరవేయాల్సిన బాధ్యత ప్రతి కుటుంబంపై ఉందని పిలుపునిచ్చారు. గతంలో పిల్లలకు రామ, కృష్ణ, కేశవ, గోవింద, శంకర వంటి అర్థవంతమైన పేర్లు పెట్టేవారని, ఆ పేర్ల ద్వారానే వేదాలు, పురాణాలు, రామాయణం, మహాభారతం వంటి మన సంస్కృతి, వారసత్వంతో పిల్లలకు సహజమైన అనుబంధం ఏర్పడేదని స్వామీజీ పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల్లో కుటుంబ విలువలను పొంపొందించడంతో పాటుగా.. కొత్త తరానికి మన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను పరిచయం చేయడంపై మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు.అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం ఒక గొప్ప మైలురాయని పేర్కొన్న స్వామీజీ.. 'రామమందిరంతో మన ప్రయాణం ఆగిపోకూడదు.. రామరాజ్యం దిశగా ముందుకు సాగాలి' అని పిలుపునిచ్చారు. 'రామో విగ్రహవాన్ ధర్మః' అనే వాక్యాన్ని ప్రస్తావిస్తూ.. ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరాముడి సద్గుణాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు తన బాధ్యతను నిర్వర్తిస్తూ, ఇతరుల బాధను తన బాధగా.. ఇతరుల ఆనందాన్ని తన ఆనందంగా భావించినప్పుడే రామరాజ్య భావన సాకారమవుతుందని వివరించారు. అయోధ్యలో భగవంతుడికి చేసే సేవతో పాటు సమాజానికి చేసే సేవ కూడా రామసేవేనని స్వామీజీ పేర్కొన్నారు. రాముడిపైన భక్తితో ఉండటం కూడా దేశభక్తేనని ఆయన పేర్కొన్నారు. పేదలకు ఇళ్లు నిర్మించడం, విద్య, వైద్య సేవలు అందించడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో బాధితులకు అండగా నిలవడం వంటి సేవలే భగవంతుడికి చేసే నిజమైన సేవగా భావించాలని సూచించారు. భారీ వర్షాలతో ఇల్లు కోల్పోయిన ఒక కుటుంబానికి గ్రామస్థులంతా కలిసి ఇటుకలు, సిమెంట్, రాళ్లు, శ్రమ అందించి కొత్త ఇల్లు నిర్మించిన ఉదాహరణను స్వామీజీ

ప్రస్తావించారు. సమాజంలో ఒకరికి కష్టం వస్తే అందరూ కలిసి అండగా నిలిచే భావనే భారతీయ సంస్కృతి గొప్పతనమని పేర్కొన్నారు. ఇలాంటి సామాజిక ఐక్యత, సేవాభావం మరింత పెరిగితే రామరాజ్య భావనను ఆచరణలోకి తీసుకురావచ్చని చెప్పారు.ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యానికి తగ్గట్టుగా సమాజ సేవ, దేశసేవలో భాగస్వాములు కావాలని స్వామీజీ పిలుపునిచ్చారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుల అనుగ్రహంతో భారతదేశం శాంతి, సమృద్ధి, సౌభాగ్యాలతో మరింత ముందుకు సాగాలని శ్రీ శ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ ఆకాంక్షించారు.

గణేష్ నవరాత్రి సందర్బంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారి నివాసంలో గణేష్ హోమం

- రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన అధికారిక నివాస గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి గణేష్ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు విఘ్నేశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించి, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు పుష్కలంగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగేందుకు ఎలాంటి అవరోధాలు లేకుండా అన్ని విఘ్నాలు తొలగించాలని ప్రార్థించారు.

సామాజిక న్యాయానికి కులగణన అనేది ప్రాథమిక సత్యం

- డా. అవ్వారు వేణు కుమార్, అధ్యక్షులు
- 42% బీసీ రిజర్వేషన్ పోరాట కమిటీ

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

తెలంగాణలో ఏటా లక్షలాది మంది విద్యార్థులు పీజీ ప్రవేశ పరీక్షలు రాసి పట్టాలు పొందుతున్నప్పటికీ, తగిన స్థాయిలో ఉద్యోగ కల్పన జరగకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని 42% బీసీ రిజర్వేషన్ పోరాట కమిటీ అధ్యక్షులు డా. అవ్వారు వేణు కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో మీడియాతో మాట్లాడారు. దేశంలో పూర్తిస్థాయి జనగణనతో పాటు కులగణన జరగకపోవడమే ఈ వ్యవస్థీకృత లోపానికి ప్రధాన కారణమని, కచ్చితమైన జనాభా లెక్కలు లేకుండా సరైన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ఆయన స్పష్టం చేశారు. మండల్ కమిషన్ ప్రకారం దేశంలో ఓబీసీ జనాభా 52% ఉండగా, తెలంగాణ సమగ్ర కులగణనలో బీసీలు 56% ఉన్నట్లు తేలిందని, కానీ విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వారి వాటా 25% కూడా లేకపోవడం బాధాకరమని వాపోయారు.స్వతంత్ర భారతదేశం ఏర్పడి 78 ఏళ్లు గడుస్తున్నా, స్పష్టమైన లెక్కలు లేకపోవడం వల్లే ఓబీసీల అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని డా. వేణు కుమార్ అన్నారు. పీజీ చదివే విద్యార్థులు అప్పులు చేసి మరీ ఫీజులు చెల్లిస్తున్నప్పటి కీ, ప్రభుత్వ రంగంలో దశాబ్దాలుగా బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ కావడం లేదని తెలి పారు. దీనివల్ల పీజీ కేవలం సర్టిఫికెట్ల ఫ్యాక్టరీలుగా మారుతున్నాయని, నిరు ద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంద ని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో తక్షణమే దేశవ్యాప్తంగా కులగణనతో కూడిన జనగణన చేపట్టాలని, జనా భాదా మాషా ప్రకారం విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఓబీసీ బ్యాక్ లాగ్ పోస్టులను 'స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్' వెంటనే భర్తీ చేయాలని పీజీ సీట్లను ఉద్యోగ కల్పనతో

అను సంధానం చేయా లని కోరారు. "రిజర్వేషన్ భిక్ష కాదు – అది మా జనాభా హక్కు" అని ఆయన తేల్చిచెప్పారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా నిర్మాణాలు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు నిర్మించే ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ లైన్ల మార్పు, వాగుల ప్రవాహం మార్పు, రహదారుల మళ్లింపు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, తాగు నీటి సరఫరా లైన్ల మార్పు అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఆయా అంశాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులు నిర్మించాలని, ఆ రహదారులను సమీప జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారు లకు అనుసంధానం చేయాలని సూచించా రు. ఏ శాఖకు ఆ శాఖ విడివిడిగా పనులు చేపడితే, అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విద్యుత్, ఆర్ అండ్ బీ, తాగు నీటి సరఫరా, నీటి పారుదల శాఖ అధికారులు సమావేశమై బీఎస్ఎ న్ఎల్ అధికారులతో చర్చించి, ఏకకాలంలో పనులు సాగేలా చూడాలని సూచించారు. ప్రస్తుత అవసరాలనే కాకుండా భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర ప్రణాళిక రూపొందించుకొని పనులు ముందుకు సాగేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సి వస్తే, విమానాశ్రయాల ప్రాంగణం లేదా సమీపంలో చెరువులను నిర్మించి, అక్కడి నుంచి ప్రవాహాలను మళ్లించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండడంతో పాటు సమీపంలోని ముఖ్య రహదారులకు అనుసంధానించేలా నిర్మించాలని సీఎం ఆదేశించారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేందుకు పూర్తి ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలతో పాటు ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి నిర్మాణంలోనూ తెలంగాణ సంస్కృతి, శిల్ప, వాస్తు కళలకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. పలు ఆకృతుల్లో మార్పులను సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్

జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, విద్యుత్ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ పవర్ గ్రిడ్ ఈడీ డొమన్ యాదవ్, టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఎయిర్ కమోడోర్ రాహుల్ శుక్లా, ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డి, స్థపతి ఈమని శివనాగిరెడ్డి పాల్గొన్నారు.

రిమ్స్‌లో అగ్ని ప్రమాదం.. సహాయక చర్యలను పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని స్పెషల్ నియోనాటల్ కేర్ యూనిట్ (SNCU)లో సోమవారం రాత్రి చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మంగళవారం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. ప్రమాదం అనంతరం చేపట్టిన రెస్క్యూ, రిలీఫ్ చర్యలను మంత్రి పరిశీలించారు.అగ్ని ప్రమాదం సమయంలో ఎస్ఎన్‌సీయూలో చికిత్స పొందుతున్న శిశువులను సురక్షితంగా ఇతర వార్డులకు తరలించిన తీరును అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న శిశువులు, పిల్లల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు.శిశువులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని వైద్యులను మంత్రి ఆదేశించారు. అవసరమైన వైద్య సహాయాన్ని తక్షణమే అందుబాటులో ఉంచాలని సూచించారు.అనంతరం పిల్లల కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. ప్రమాదం నేపథ్యంలో ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రిమ్స్ ఆసుపత్రిలోని ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టిన చర్యలు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

దళితుల ఆత్మగౌరవానికి ప్రతిక ప్రజా ప్రభుత్వం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

దళితులపై ఇప్పటివరకు 7,563 కేసులు నమోదయ్యాయని, వాటిలో బాధితులకు నిబంధనల మేరకు పరిహారం, ఇతర సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. మంగళవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్ నిరోధక) చట్టం–1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇదే తొలిసారి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగిందని మంత్రి గుర్తు చేశారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.రాష్ట్రంలో చట్టం అమలు తీరు, నమోదైన కేసులు, దర్యాప్తు, విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహా యం, పునరావాసంపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. చట్టంపై అవగాహన కార్యక్ర మాలు, కేసుల విచారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుపైనా చర్చించినట్లు చెప్పారు.

7,563 కేసులపై సమీక్ష

ఇప్పటివరకు 7,563 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసులు నమోదయ్యాయని మంత్రి వెల్లడించారు. ఆయా కేసుల్లో బాధితులకు నష్టపరిహారం, ఇతర సహాయ చర్యలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్ విడుదలతో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానల్ ద్వారా సత్వరమే విడుదల చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.కేసుల దర్యాప్తు, విచారణలో జాప్యానికి తావులేకుండా చూడాలని, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా పోలీసు, సంక్షేమ, న్యాయ శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి సమావేశంలో స్పష్టం చేసినట్లు మంత్రి తెలిపారు.

పదేళ్లలో ఒక్క సమావేశం కూడా ఎందుకు నిర్వహించలేదు?'

గత పదేళ్లలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ సమావేశాన్ని ఎందుకు నిర్వహించలేదని మంత్రి ప్రశ్నించారు. దళిత వర్గాలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు జరిగినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలోనూ దళితుల సమస్యలపై సమీక్షకు ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరో పించారు.దళితులు కోరుకునేది ఆత్మగౌరవం, సమా నత్వం, భద్రత మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రభు త్వం దళిత, గిరిజన వర్గాలకు అండగా ఉంటుందని తెలిపారు.

దళితుల అవమానాన్ని సహించం

ఇటీవల శాసనసభలో స్పీకర్ కుర్చీ, ఆయన తల్లికి సంబంధించిన అంశంలో చోటుచేసుకున్న పరిణామాలపై దళిత సంఘాలు నిరసన వ్యక్తం చేసిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. అనంతరం ఆ ప్రదేశాన్ని పశువులతో శుద్ధి చేయడాన్ని తప్పుబట్టారు. ఈ ఘటనపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన దళిత నాయకులు కూడా స్పందించకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకునేలా సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు.

సీఎం స్వయంగా కేసుల వివరాలు అడిగారు

రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా అట్రాసిటీస్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారని మంత్రి తెలిపారు. ఎన్ని కేసులు నమోదయ్యాయి? ఎన్ని కేసుల్లో దర్యాప్తు పూర్తయింది? విచారణ ఏ దశలో ఉంది? బాధితులకు ఆర్థిక సహాయం అందిందా? తదితర అంశాలపై ముఖ్యమంత్రి అధికారులను వివరాలు అడిగారని చెప్పారు. ఇది ప్రజా ప్రభుత్వానికి ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు

దళితులు, ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. 25 లక్షల ఎకరా లకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదేనని పేర్కొన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం దళితులకు

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో 31 శాతం ఇళ్లు దళితులకు, 17 శాతం ఇళ్లు ఎస్టీలకు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

3.48 కోట్ల మందికి సన్నబియ్యం

రాష్ట్రంలో 3 కోట్ల 48 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. సన్నబియ్యం ద్వారా దళిత, గిరిజన వర్గాలకు నాణ్యమైన ఆహారం అందించగలుగుతున్నామని చెప్పారు.

27.5 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం

చదువొక్కటే జీవితాలను మార్చగలదని మంత్రి అన్నారు. అట్టడుగు వర్గాల పిల్లలను విద్య వైపు నడిపించకుండా వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు 27.5 లక్షల విద్యార్థులకు అల్పా హారం అందిస్తున్నామని తెలిపారు.పిల్లలను చదువుతో పాటు క్రీడల వైపు కూడా ప్రోత్సహించాలని తల్లిదండ్రు లకు సూచించారు. దళిత, గిరిజన వర్గాల సమగ్ర అభ్యున్నతికి నాణ్యమైన విద్య అత్యంత కీలకమని చెప్పారు.

హాస్టళ్లకు ప్రతి నెలా నిధులు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లకు నిధుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ప్రతి నెల మొదటి వారంలోనే కాస్మొటిక్ ఛార్జీలతో పాటు మెస్ ఛార్జీలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఈ ప్రభుత్వం మీది.. మీ కోసం పనిచేస్తుంది'

దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఆత్మగౌరవం, సమానత్వం, విద్య, ఉపాధి, సంక్షేమం ద్వారా ఆయా వర్గాల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి మంత్రి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీల ఫోరం చైర్మన్ డాక్టర్ మల్లు రవి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు డా. కవ్వం పల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, వెడ్మ బొజ్జు, డాక్టర్ మట్టా రాగమయి, వేముల వీరేశం,మురళీ నాయక్ పాల్గొన్నారు.

పర్వేదలో ఘనంగా గణేష్ నిమజ్జనం

శంకర్‌పల్లి, వెలుతురు సెప్టెంబర్ 22 : మండలంలోని పర్వేద గ్రామంలో యువసేన అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలు ఆద్యంతం సందడిగా సాగాయి. నిమజ్జనాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వామివారి పాటలకు అనుగుణంగా యువత చేసిన నృత్యాలు అలరించాయి.స్వామివారి కోలాటం, బతుకమ్మ, జానపద గీతాలకు మహిళలు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి హాజరైన ప్రజలు ఉత్సాహంగా తిలకించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలు పోటాపోటీగా సాగాయి. యువకులు సిండికేట్‌గా ఏర్పడి లడ్డూను రూ.1.50 లక్షలకు దక్కించుకున్నారు.

అవగాహన

నో డ్రగ్స్.. సైబర్ నేరాలపై

వేడుకల్లో శంకర్‌పల్లి పోలీసులు పాల్గొని 'నో డ్రగ్స్', సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రతి ఏటా మట్టి వినాయకుడే..

'గో గ్రీన్ గణేశా' పేరుతో పర్వేదలో మట్టి వినాయకుడిని ఏర్పాటు చేయడం పర్యావరణ పరిరక్షణపై ఆలోచింపజేసిందని గ్రామ సర్పంచ్ సురేందర్‌గౌడ్ తెలిపారు. రెండు రోజుల క్రితం గ్రామ పాలకవర్గంతో సమావేశం నిర్వహించి, ఇకపై గ్రామంలో ప్రతి ఏటా మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించాలని నిర్ణయించినట్లు చెప్పారు. గ్రామంలో ఏర్పాటు చేసిన 16 గణేష్ మండపాల నిర్వాహకులకు మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుపై సూచనలు, ఆదేశాలు జారీ చేయనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

మహంకాళి నగర్‌లో నీటి సమస్యకు పరిష్కారం చూపిన జిల్లా గణేష్ నేత

కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 వెలుతురు: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్‌లో గత పదిహేను రోజులుగా కొనసాగుతున్న మంజీరా నీటి సమస్యను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా గణేష్ నేత పరిష్కరించారు. శంశిగూడ ప్రధాన రహదారి పక్కన ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ వెనుక ప్రాంతానికి చెందిన స్థానికులు, మహిళలు మంజీరా నీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జిల్లా గణేష్ నేత దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే సంబంధిత మేనేజర్‌కు ఫోన్ చేసి, లైన్‌మన్ దిశల్‌ను సంఘటన స్థలానికి పిలిపించి, స్థానికుల సమక్షంలో నీటి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ, గత నెలలో కూడా ఇదే తరహా సమస్య తలెత్తినప్పుడు డీజీఎం, మేనేజర్‌లతో మాట్లాడి సమస్యను పరిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. అయినప్పటికీ మళ్లీ అదే సమస్య పునరావృతం కావడం సరికాదన్నారు. నీటి సరఫరా విషయంలో ప్రజలు ఫోన్ చేసినప్పుడు సరైన స్పందన ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు కేటాయించిన సమయానికి నీటిని సక్రమంగా విడుదల చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి అలసత్వం ప్రదర్శిస్తే స్థానిక ఎమ్మెల్యే అరికపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి నగర్‌కు చెందిన స్థానికులు, మహిళలు పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.. బండి రమేష్..

కూకట్ పల్లి సెప్టెంబర్ 22 వెలుతురు:

కూకట్‌పల్లి 5వ ఫేజ్, బాలానగర్ డివిజన్ పరిధిలోని సంజీవయ్య కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

సమస్యల నుండి ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

- జగదీశ్వర్ రెడ్డి పై అర్థంలేని ఆరోపణలు చేయడం ఎమ్మెల్యే కు తగదు.
- అధికారం మీదే కదా నిందలు మాని నిజాలు తేల్చాలి.
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నేబోయిన రమేష్.

మోత్కూరు సెప్టెంబర్ 22 వెలుతురు :

తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామెల్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పై అర్థంలేని ఆరోపణలు చేయడం తగదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నేబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డిలు అన్నారు.నీకు రాజకీయబిక్ష పెట్టిన జగదీశ్వర్ రెడ్డికి అక్రమ ఆస్తులంటున్న నీవు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దె రకం అని అన్నారు. మూడేళ్లకాలంలో ఎన్ని ఆస్తులు అక్రమంగా కూడబెట్టినావో బహిరంగ చర్చకు రాగలవా అని సవాల్ విసిరారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి,సమస్యల నుండి ప్రజలను పక్కదోవ పట్టించి, పరిపాలన చేతగాక ప్రతిపక్ష నాయకుల ఇండ్ల చుట్టూ తిరుగుతూ ప్రజలను మోసం చేస్తున్నది కాక జగదిశన్న పై నిందలువేయడానికి సిగ్గుండాలన్నారు.ఏమైనా అక్రమ భూములుంటే అధికారం లో ఉన్నది మీరే కాబట్టి విమర్శలు కాకుండా సరైన విచారణ చేపించాలని హితవు పలికారు. ఈమూడేళ్లకాలంలో కెసిఆర్ పైన ఆరోపణలు తప్పా ఒక్కటైనా రుజువు చేశారా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను,మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోంమల్లు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్,సీనియర్ నాయకులు మర్రి అనిల్ ,మాజీ సర్పంచ్ రాంపాక నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నేర్లకంటి మచ్చగిరి, పోన్నె బోయిన మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే అర్హుల ఎంపిక జరగాలి

- శంకర్పల్లి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్

శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 22 :

చేయూత పెన్షన్ల దరఖాస్తుల పరిశీలన నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా జరగాలని శంకర్పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వి. ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని కొండకల్ తండాలో మంగళవారం కొనసాగుతున్న చేయూత పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను ఆయన అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెరిఫికేషన్ బృందం క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుల వివరాలను ఏ విధంగా నమోదు చేస్తోందనే అంశాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వెరిఫికేషన్ అధికారులకు పలు కీలక సూచనలు, దిశా నిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా, ఎక్కడా చిన్న పొర పాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం లబ్ధిదారుల వివరాలను నమో దు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి తనిఖీ కార్యక్ర మంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (RI) శ్రీనయ్య, పంచాయతీ కార్యదర్శి రియా జ్, అలాగే సంబంధిత వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ లో ఘనంగా వినాయక నవరాత్రోత్సవాలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్

కూకట్ పల్లి సెప్టెంబర్ 22 వెలుతురు: కేపీహెచ్‌బీ కాలనీ 5వ రోడ్ లో వినాయక చవితి నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. స్థానిక నాయకులు కొండల్, రాజిరెడ్డి, నలిని కుమార్, ఉత్సవ కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రేమకుమార్ ప్రారంభించి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని కోరుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన కొండల్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, బోలిబోయిన శ్రీనివాస్, దాసరి వెంకట్, గోపాల్ కృష్ణ, నీరజ్ కుమార్, స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో అదనపు అండర్ పాస్‌లు ఏర్పాటు చేయాలి

- ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను కోరిన బీజేపీ శ్రేణులు

చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 22:

హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–65) విస్తరణలో భాగంగా చౌటుప్పల్ పట్టణంలో చేపడుతున్న బ్రిడ్జ్ నిర్మాణ పనుల్లో స్థానిక ప్రజల సౌలభ్యం కోసం అదనపు అండర్ పాస్‌లు నిర్మించాలని బీజేపీ శ్రేణులు విజ్ఞప్తి చేశాయి. బంజారాహిల్స్‌లోని ఎన్‌హెచ్‌ఏఐ (NHAI) కార్యాలయంలో ఆ సంస్థ రీజినల్ ఆఫీసర్ (RO) శివశంకర్ మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ (PD)లను బీజేపీ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. చౌటుప్పల్ బస్టాండ్ దగ్గర మరియు చిన్న కొండూర్ – నారాయణపురం చౌరస్తా నుంచి వలిగొండ రోడ్డు వరకు గల ఒక కిలోమీటర్ పరిధిలో స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా ఆ ప్రాంతంలో సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, ఫైర్ స్టేషన్ ఉన్నందున రెండు అండర్ పాస్‌లు (UPC మరియు VPC) ఏర్పాటు చేయాలని విన్నవించారు. స్థానిక రైతులు తమ పశువులు మరియు గొర్రెలను సురక్షితంగా రోడ్డు దాటేందుకు వీలుగా ఎల్లగిరి చౌరస్తా దగ్గర 10 అడుగుల వెడల్పుతో ప్రత్యేకంగా ఒక అండర్ పాస్ ఇవ్వాలని కోరారు. కొయ్యలగూడెం వద్ద ప్రస్తుతం ప్రతిపాదిత అండర్ పాస్ చాలా చిన్నదిగా ఉన్నందున, దానిని మరో 30 అడుగులు పెంచి విశాలమైన పెద్ద అండర్ పాస్‌గా నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.నాయకుల విజ్ఞటనపై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్, సీనియర్ నాయకులు రమణ గోని, శంకరయ్య, మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, రిక్కల సుధాకర్ రెడ్డి, కంది లక్ష్మారెడ్డి, కడారి ఐలయ్య, ఫ్లోర్ లీడర్ బుడ్డ సురేష్, పోలపల్లి ముత్తయ్య, చెరుకు శివ తదితరులు పాల్గొన్నారు.

రేపటి భవిష్యత్తు కోసం ఆయుర్వేదం

చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 22:

"ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్రతిరోజూ యోగాను ఆచరిద్దాం – ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం" అని చౌటుప్పల్ ప్రభుత్వ యునాని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రోజ్ మేరీ విద్యార్థులకు సందేశాన్ని అందించారు.

11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా

చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ & కాలేజ్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఆయుష్' శాఖ ఆధ్వర్యంలో "రేపటి భవిష్యత్తు కోసం ఆయుర్వేదం" కార్యక్రమంలో భాగంగా యోగా వాక్ మరియు యోగా అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా, ధ్యానం, యోగా ఆసనాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. నిత్య జీవితంలో యోగాను అలవాటుగా చేసుకోవడం ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత మరియు ఒత్తిడి నియంత్రణకు సహాయపడుతుందని వివరించారు.విద్యార్థులతో సూర్య నమస్కారాలు, తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం తదితర యోగా ఆసనాలను సాధన చేయించి వాటి ప్ర యోజనాలను వివరించారు.కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ హేమలత, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఫార్మసిస్ట్ డి. సరిత, యోగా ఇన్‌స్ట్రక్టర్లు వి. ఝాన్సీ, పి. సాత్విక్, ప్రకృతి వైద్య నిపుణులు అశ్విన్, పాఠశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

టీం గజానంద్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు

కూకట్ పల్లి సెప్టెంబర్ 22 వెలుతురు:

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శిశు మందిర్ స్కూల్ వద్ద టీం గజానంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు హాజరై జగద్గిరిగుట్ట సీఐ సురేష్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగబాలు తదితరులతో కలిసి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. అనంతరం యశ్వంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని రోజాదేవి రంగారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీం గజానంద్ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

మంచాలలో విద్యుత్ సమస్యలపై రైతుల ఆందోళన

- వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్

మంచాల వెలుతురు సెప్టెంబర్ 22; మంచాల మండలం వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మంచాల మండలం విద్యుత్ శాఖ ఏఈ బాజీ సింగ్ కువినతి పత్రం అందజేసిన రైతులుసంద ర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని ఆరోపిస్తూ రైతులు ఆందోళన చేపట్టారు విద్యుత్ సరఫరా సక్రమంగా లే కపోవడంతో పంట లకు సకాలంలో సాగునీరు అందించలేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని రైతులు ఆవేద న వ్యక్తం చేశారు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయం గా సరఫరా చేయాలని తరచూ ఏర్పడుతున్న అంతరాయాలను వెంటనే పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేశారు విద్యుత్ సమస్యల కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఆం దోళన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యు త్ సమస్యకు శాశ్వతప రిష్కారం చూపాలని రైతులు కోరారు సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలోసీపీఎం పార్టీ మం చాల గ్రామకార్యదర్శిదూస రి సత్తయ్యగౌడ్ శాఖ సభ్యులు ఏర్పుల యాదయ్య చీర కొముర య్య ఏర్పుల కృష్ణ నరసింహ ఏడుపుల బాలరాజ్ శివకుమార్ రమేష్ వర్గాల ప్రభాకర్ గడ్డం దర్శన్ జంగాల రమేష్ రైతులు పాల్గొన్నారు.

మంచాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ జలార్పన్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మంచాల గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్

- త్రాగు నీరు వృథా చేయకుండా ప్రతి నల్లాకు ఆన్ ఆఫ్ బటన్ పెట్టుకోవాలి మిషన్ భగీరథ ఏఈ మాల్యాద్రి

మంచాల వెలుతురు సెప్టెంబర్ 22:

మంచాల మండలం కేంద్రంలో మంచాల గ్రామంలో జరిగిన తెలంగాణ ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ జలార్పన్ దివస్ నిర్వహించారు ఈకార్యక్రమనికి విచ్చేసిన మిషన్ భగీరథ ఏఈ మా ల్యా ద్రి పాల్గొని గ్రామంలో నీటిని వృధాచే యకూడదని ప్రతిఒక్క ఇంటి నల్లాకు ఆన్ ఆఫ్ బట న్ పెట్టుకోవాలని సూచించారు మిషన్ భగీరథ నీరు వచ్చి ఆగిపోయిన తర్వాత వెంటనేట్యాంక్ లోఉన్న నీరు వెనుకకు పోయినీరు కలుషితం జరుగుతుందని తెలిపారు నీటిని పొదుపుగా వా డాలని సూచించారు. గ్రామంలో నీటిసమస్య ఉన్నందున కొత్తగా ఐదుబోర్లు వేయించాలని మరి యు గ్రామంలో మిషన్ భగీరథ పైపు లైన్లను మరమ్మతులు చేసి ప్రతిఇంటికి నీరు వచ్చేవిధంగా ముఖ్యంగా 1,2, 3 వార్డులలో నీరు సరిగా రావడంలేదని తక్షణమే మరమ్మతులు చేయించినీరు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ గ్రామఉపసర్పంచ్ పందుగుల లింగం.గౌడ్ వార్డు సభ్యులు గ్యార జంగయ్య పుడుత సాయిలు నీళ్ల పారి జాత కృష్ణ గడ్డం పారిజాత బా బయ్య దూసరి కల్పన కుమార్ మాజీ ఎంపిటిసి రావుల మల్లయ్య గ్యార జగన్ ఏడుకొండ రాములు రావుల శ్రీనివాస్ పొనగంటి సంప త్ రెడ్డి ఏర్పుల నరసింహ ఏలమోని యాదయ్య గడ్డం శ్రీకాంత్ గ్యార శరత్ రావుల ఆనంద్ ఫీల్డ్ అసిస్టెంట్ కుమారస్వామి మెన్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

- గాంధీనగర్ శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మహా అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 22 వెలుతురు

ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని శాంతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు రాచకొండ శ్రీనివాస్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీ నగర్ లో శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం వినాయక మండపం వద్ద పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు . అంతకు ముందు గణనాథుడికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన భక్తులను స్థానికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవచింతన పెంపొందాలని అన్నారు. ఆధ్యాత్మిక భావంతో దైవచింతనతో ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. ముఖ్యంగా నేటి యువత, విద్యార్థులు దైవభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, పాటించాలని కోరారు . దాదాపు 40 సంవత్సరాలుగా శాంతి యూత్ అసోసియేషన్ ద్వారా ఈ ప్రాంతంలో యువ చైతన్య కార్యక్రమాలు, సామాజిక సేవ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాలు చేస్తున్న ఏకైక సీనియర్ సంస్థ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేకంగా విశేష పూజలు నిర్వహించారు . అనంతరం సీనియర్ యువ నాయకుడు కోల వెంకటేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన పుట్టినరోజు వేడుకలను నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మహా అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా గాంధీనగర్ కాలనీ తో పాటు పట్టణంలోని అనేక ప్రాంతాల నుండి వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నప్రసాదం కోసం భక్తులు స్థానికులు భారీ ఎత్తున తరలి రావడంతో గాంధీనగర్ చౌరస్తా భక్తులతో కిక్కిరిసి పోయింది. వచ్చిన భక్తులందరికీ పెద్ద ఎత్తున అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ సభ్యులు ఆలేటి కర్ణ, కే సింహయ్య , జి నర్సోజి , డి నీరజ్ , ఆర్ హరికుమార్ , సాయి, వై అరుణ్, డి వినయ్ తదితర శాంతి యూత్ అసోసియేషన్ సభ్యులతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించి పాల్గొన్న టి రామకృష్ణ, ఆకుల పద్మ , కోల వెంకటేష్ గౌడ్ , ఎరుకల అనిల్ కుమార్ , పి విశ్వనాథం తదితరులకు , అదేవిధంగా సీనియర్ నాయకులు సీసా కృష్ణ గౌడ్ మిట్ట వెంకటయ్య గౌడ్ తదితరులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శాంతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే రకంగా ప్రతి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

వీఓఏలకు న్యాయం చేయాలి

- రూ.26 వేల వేతనం.. ఉద్యోగ భద్రత కల్పించాలి.

మునుగోడు,సెప్టెంబర్ 22 (వెలుతురు):

గ్రామ సంఘాల సహాయకులు (వీఓఏ) ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మునుగోడు మండల వీఓఏలు మంగళవారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను కలిసి వినతిపత్రం అందజేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా 17,606 మంది వీఓఏలు 26 ఏళ్లుగా మహిళా సంఘాల ఏర్పాటు,రుణాల ఇప్పించడం, రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ నమోదు, ప్రభుత్వ పథకాల అమలులో సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రూ.5 వేల గౌరవ వేతనం మాత్రమే అందుతోందని, ప్రభుత్వం ఇచ్చిన

హామీ మేరకు నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని కోరారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు రూ.10 లక్షల బీమా, ప్రసూతి సెలవులు, అర్హులకు సీసీలుగా పదోన్నతులు, యూనిఫాం, గ్రామ సంఘాలకు ల్యాప్‌టాప్, ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వీఓఏల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీఓఏల మండల కమిటీ అధ్యక్షులు పిట్టల రఘు,జనిగల ముత్యాలు, వనం వెంకన్న,దొడ్డి రవి, అహల్య,రిజ్వాన, తులసి,సునీత తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలి

మునుగోడు, సెప్టెంబర్ 22 (వెలుతురు):

సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ నిధులను మరింత పెంచాలని కోరారు. వైద్య ఖర్చులు పెరగడంతో పేదలు అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల పరిశీలన, చెక్కుల మంజూరులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పేదల కు విద్య, వైద్యం ఉచితంగా అందేలా ప్రభు త్వాలు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు బోలుగూరి నరసింహ, బచ్చనగోని గాల

య్య, తీర్పారి వెంకటేశ్వర్లు, చాపల శ్రీనివాస్, నలపరాజు సతీష్, బొడిగ సైదులు, మందుల పాండు, వనం వెంకన్న, ఈదులకంటి కైలాస్, కట్కూరి లింగస్వామి, గోపగోని ఉదయ్ పాల్గొన్నారు.

ఓల్డ్ సిటీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

- కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలి: ఎండి ఖలీల్
- వినాయకుడి సన్నిధిలో భక్తులకు అన్నప్రసాద వితరణ.. భారీగా తరలివచ్చిన భక్తులు

గుండాల సెప్టెంబర్ 22 (వెలుతురు):

గుండాల మండల కేంద్రంలోని ఓల్డ్ సిటీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద మంగళవారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్, 9వ వార్డు సభ్యుడు శ్రీరాములు, ఉదయ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంతో వినాయక మండపం వద్ద సందడి నెలకొంది.ఈ సందర్భంగా ఎండి ఖలీల్ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని, ఆధ్యాత్మిక

కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదపడాలని పేర్కొన్నారు.

"అన్నప్రసాద దాతలకు సన్మానం"

అన్నదాన కార్యక్రమానికి సహకరించిన అన్నప్రసాద దాతలను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు.కార్యక్రమంలో గిరి, కత్తుల శ్రీనివాస్, ఆవుల శివకుమార్, మధు, రాజు, సతీష్, నితీష్, ఉమేష్‌తో పాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ గుండాలలో ఘనంగా 'ఏక్ పేడ్ మాకే నామ్

- తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటిన హెడ్‌మాస్టర్ చంద్రకళ

గుండాల సెప్టెంబర్ 22(వెలుతురు):

పర్యావరణ పరిరక్షణతో పాటు తల్లిపై గౌరవాన్ని చాటేలా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఏక్ పేడ్ మాకే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమాన్ని గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ చంద్రకళ.. విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, కన్నతల్లి జ్ఞాపకార్థంగా లేదా తల్లిపై ఉన్న గౌరవంతో ఒక్కొక్కరు ఒక మొక్కను నాటి, దానిని బాధ్యతగా సంరక్షించాలని ఆమె పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం అందించడంలో చెట్ల ఎంతో కీలకమని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు చూపుతున్న ఆసక్తిని అభినందించారు.

"మొక్క నాటడమే కాదు.. సంరక్షణే లక్ష్యం"

పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులు సూచించారు. తల్లిపై ప్రేమకు ప్రతీకగా మొక్కను నాటి, దాని ఎదుగుదలను తల్లితో ముడిపెట్టుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై మరింత

చైతన్యం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సీఆర్‌పీ దేవనబోయిన లింగయ్య, సైన్స్ టీచర్ రౌతు భాగ్యలక్ష్మి , పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, ప్రయాణికుల కళ్ళల్లో దుమ్ము

- నీటిని కొట్టే బాధ్యత మాది కాదంటూ వాహనదారులకు సమాధానం.
- రోజుకు రెండు సార్లు నీటిని కొట్టాలని రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసితులు, ప్రయాణికుల డిమాండ్.

మోత్కూర్, సెప్టెంబర్ 22,వెలుతురు :

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పనకబండ చౌరస్తా నుండి రాజన్న గూడెం వరకు రోడ్డు పనులు జరుగుతున్న క్రమంలో రోడ్డును తవ్వి మట్టి పోసి రోలర్తో తొక్కించారు.కానీ వేసిన రోడ్డుకి దుమ్ము లేవకుండా వాటర్ ట్యాంకర్ తో నీళ్లు కొట్టకుండా కాంట్రాక్టర్ వదిలేసాడు. రోడ్డు మీద నుండి వెళ్లే వాహనదారులు బస్సులు, లారీలు, డీసీఎంల వెనుక నుండి వెళ్లే వారికి ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకుండా దుమ్ము లేవడంతో టు వీలర్ వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఆ రోడ్డు వర్క్ చేసే సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డిని అటుగా వెళ్లే వాహనదారులు రోడ్డుకి నీళ్లు ఎందుకు కొట్టడం లేదని ప్రశ్నించగా రోజుకు రెండు మూడు సార్లు కొట్టడంతో రోజుకు మాకు వాటర్ ట్యాంకర్ కి 1500 రూపాయలు ఖర్చు వస్తుందని, దుమ్ము లేవకుండా నీళ్లు కొట్టేది మా కాంట్రాక్ట్ లో లేదని అందువల్లే నీళ్లు కొట్టడం లేదని సమాధానం చెబుతున్నాడని అన్నారు. ట్యాంకర్ తో నీళ్లు కొట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందికి గురవుతున్నామని వాహనదారులు అక్కడ

నివసించేటువంటి ప్రజలు దుమ్ములేవడంతో రోగాల బారిన పడుతున్నామని అన్నారు. రోడ్డుకి రోజుకి రెండుసార్లు కొడితేనే దుమ్ము లేవకుండా వాహనదారులకి వెళ్లే గ్రామ స్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుం దని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోని రోజుకి రెండు మూడు సార్లు అయినా రోడ్డుకి దుమ్ము లేవకుం డా నీళ్లు కొట్టించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులకు వ్యవసాయ కరెంట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- చౌటుప్పల్ DE కార్యాలయం ఎదుట కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ధర్నా

చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 22:

వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ విద్యుత్ శాఖ DE కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయానికి ప్రభుత్వం ప్రకటించిన మేరకు విద్యుత్ సరఫరా జరగడం లేదని, విద్యుత్ కోతల కారణంగా రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బోర్లు, మోటార్లపై ఆధారపడే రైతులకు కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు.

లాగ్‌బుక్ చూపించాలని DEని కోరిన కూసుకుంట్ల

వ్యవసాయానికి వాస్తవంగా ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నారో లాగ్‌బుక్‌లో ఉన్న వివరాలను చూపించాలని విద్యుత్ శాఖ అధికారులను కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కోరారు. అయితే అధికారులు వెంటనే స్పష్టమైన వివరాలు వెల్లడించకుండా, సరఫరా వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేస్తామని చెప్పినట్లు ఆయన తెలిపారు.రైతులకు న్యాయమైన విద్యుత్ అందడం లేదని, ఇవ్వాల్సిన సమయానికి కూడా సరఫరా జరగడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అనంతరం, ఇకపై అదనంగా రెండు గంటల విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చినట్లు కూసుకుంట్ల తెలిపారు.ఇటీవలి కాలంలో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ విద్యుత్ కోతలు, తక్కువ వోల్టేజ్‌పై రైతులు ఆందోళనలు చేసినట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి.

'కేసీఆర్ కట్టిన ఇల్లు, పెట్టిన వ్యవస్థను సక్కగా నడిపితే సరిపోదా?'

కాంగ్రెస్ ప్రభుత్వంపై కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. "కేసీఆర్ గారు కట్టిన ఇల్లు, పెట్టిన వ్యవస్థను పదేళ్లు సక్కగా నడిపిన ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చింది. అదే వ్యవస్థను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు సక్రమంగా నడపలేకపోతున్నది?" అని ప్రశ్నించారు.వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించడం తమ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన విధానమని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్న నేపథ్యంలో, ప్రస్తుత ప్రభుత్వం కూడా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని అధికారికంగా ప్రకటించింది.'అప్పుడు రెండు గంటల కరెంట్‌పై ప్రశ్నించారు.. ఇప్పుడు ఆరు గంటలు కూడా ఇవ్వడం లేదు' మంత్రిపై కూడా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శలు."బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఇదే విద్యుత్ కార్యాలయానికి వచ్చి రైతులకు 24 గంటల కరెంట్ కాకుండా రెండు గంటలు మాత్రమే ఇస్తున్నారని ప్రశ్నించారు. మరి ఇప్పుడు రైతులకు కనీసం ఆరు గంటల కరెంట్ కూడా సక్రమంగా ఎందుకు ఇవ్వడం లేదు? ఇప్పుడు ఆ నాయకులు ఎక్కడ ఉన్నారు?" అని ప్రశ్నించారు.రైతుల పొలాలకు కరెంట్ ఎన్ని గంటలు అందుతున్నదనే విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల ఇతర ప్రాంతాల్లో కూడా సబ్‌స్టేషన్ లాగ్‌బుక్ ఆధారంగా వ్యవసాయ విద్యుత్ సరఫరాపై ప్రతిపక్ష నేతలు ప్రశ్నలు లేవనెత్తిన సందర్భాలు నమోదయ్యాయి.

'స్థానిక ఎమ్మెల్యేకు నియోజకవర్గ రైతుల సమస్యలు పట్టడం లేదు'

మునుగోడు నియోజకవర్గంలోని రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే స్పందించడం లేదని కూసుకుంట్ల ఆరోపించారు."మంత్రి చుట్టూ తిరగడం తప్ప నియోజకవర్గంలో రైతుల సమస్యలు, ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. రైతులు కరెంట్ కోసం ఇబ్బందులు పడుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలోకి వచ్చి సమస్యను పరిష్కరించాలి" అని అన్నారు.రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని, విద్యుత్ సరఫరా సమయాలను పారదర్శకంగా వెల్లడించాలని, కోతలు ఉంటే ముందుగానే రైతులకు సమాచారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

రైతుల సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం

వ్యవసాయ విద్యుత్ విషయంలో రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ రైతుల పక్షాన నిలబడుతుందని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు ఇచ్చిన హామీ మేరకు అదనంగా రెండు గంటల సరఫరా జరుగుతుందా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు."రైతు పంట పండించడానికి నీరు,

కరెంట్ రెండూ కీలకం. కరెంట్ సక్రమంగా లేకపోతే బోర్లు ఉన్నా రైతుకు ప్రయోజనం ఉండదు. రైతాంగాన్ని ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నాణ్యమైన విద్యుత్ అందించాలి" అని కూసుకుంట్ల డిమాండ్ చేశారు. వ్యవసాయ విద్యుత్ సమస్యపై చౌటుప్పల్‌లో నిర్వహించిన ధర్నాతో విద్యుత్ సరఫరా అంశం మరోసారి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ గిర్కటి నిరంజన్ గౌడ్ గారు, మున్సిపాలిటీ పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి గారు, సింగిల్ విండో మాజీ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి గారు, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి గారు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్ గారు, నారాయణపురం మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ గారు, చౌటుప్పల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మరియు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

నిమజ్జన మార్గంలో గుంతల గండం.. అధికారుల నిర్లక్ష్యం!

- రంజోల్ వార్డు-6లో వర్షపు నీటితో అధ్వానంగా రోడ్లు...
- భారీ వినాయక విగ్రహాల తరలింపుపై ఆందోళన...
- వెంటనే మరమ్మతులు చేపట్టాలని బీజేపీ నేత రమేష్‌రెడ్డి డిమాండ్...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మునిసిపల్ పరిధిలోని రంజోల్ వార్డు నంబర్ 6లో రోడ్ల దుస్థితిపై బీజేపీ జహీరాబాద్ టౌన్-2 అధ్యక్షుడు రమేష్‌రెడ్డి బసంతాపూర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పలు రహదారులపై నీరు నిలిచిపోవడంతో రోడ్లు బురదమయంగా మారడంతో పాటు పెద్ద సంఖ్యలో గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. దీంతో స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.త్వరలో వినాయక నిమజ్జనం నిర్వహించనున్న నేపథ్యంలో ఈ రహదారుల మీదుగా భారీ వినాయక విగ్రహాల ను తరలించాల్సి ఉంటుందని రమేష్‌రెడ్డి తెలిపా రు. ప్రస్తుతం రోడ్లపై నీరు నిలిచి ఉండటంతో గుంతలు కనిపించని పరిస్థితి నెలకొందన్నారు. భారీ విగ్రహాలను తరలించే వాహనాలు గుంత ల్లో ఇరుక్కుపోవడం లేదా అదుపుతప్పడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళ న వ్యక్తం చేశారు. భక్తులు, నిర్వాహకులు, వా హనదారులకు ఇబ్బందులు తలెత్త కుండా ముం దస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

వెంటనే మరమ్మతులు చేపట్టాలి:



వినాయక నిమజ్జనానికి ముందే అధికారులు స్పందించి రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని తొలగించాలని రమేష్‌రెడ్డి కోరారు. గుంతలను గుర్తించి వాటిని మట్టితో లేదా సంబంధిత రహదారి నిర్మాణ సామగ్రితో పూడ్చి, రహదారిని చదును చేయాలని డిమాండ్ చేశారు. నిమజ్జన మార్గాన్ని పూర్తిగా పరిశీలించి అవసరమైన చోట్ల తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని కోరారు.వినాయక నిమజ్జనం సందర్భంగా భారీ సంఖ్యలో ప్రజలు, భక్తులు రహదారులపైకి వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని రమేష్‌రెడ్డి సూచించారు. నిమజ్జనం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రహదారులను సురక్షితంగా మార్చాలని ఆయన కోరారు.

ఆలయ నిర్మాణానికి టీటీడీ సహాయానికి చైర్మన్ సానుకూలత

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 22 :

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్‌లో భవ్యమైన వెంకటేశ్వర ఆలయ నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా ఆర్థిక సహాయం ఇప్పించాలని ఆలయ వ్యవస్థాపకులు, లలితా వైభవం ట్రస్టు అధ్యక్షులు మలమంచి మోహన్ జోషి, సోమవారం సుప్రీం కోర్టు న్యాయవాది ఉదయసాగర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ జైపాల్‌రెడ్డిల ద్వారా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును కలిశారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలో వెంకటేశ్వర ఆలయం లేనందున వైభవంగా ఆలయ నిర్మాణం చేయడం కోసం పనులు ప్రారంభించామని, అందువల్ల టీటీడీ

ద్వారా ఆర్థిక సహాయం ఇప్పించాలని, ఇందుకోసం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.దీంతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు గారు సానుకూలంగా స్పందించి మోహన్ జోషికి అందించిన వినతిపత్రాన్ని పరిశీలించి పరిగణించాలని టీటీడీ జె ఈ ఓ గారికి పంపారు. నారాయణఖేడ్ పరిసర ప్రాంత భక్తులు ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించి సహకరించాలని కోరారు. జోగిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ జోగినాథం మరియు , నారాయణఖేడ్ ఆలయ కమిటీ బాధ్యులు తదితరులు ఉన్నారు...

తునికి గ్రామంలో వితంతు, కల్లుగీత కార్మికుల, ఒంటరి మహిళ ల పెన్షన్స్ వెరిఫికేషన్

కౌడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 22:

కౌడిపల్లి మండలంలోని తునికి గ్రామ పంచాయ తి పరిధిలో కొత్తగా అప్లై చేసుకున్న వితంతు, కల్లుగీత కార్మి కులు, ఒంటరి మహిళ కు సంబంధించిన 27 అప్లికే షన్స్ రావడం జరిగిందని వాటన్నిటిని వెరిఫికేషన్ చేయడం జరిగిందని మండల విద్యాధికారి బాల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుండలి ధనలక్ష్మి శేఖర్, పంచాయతీ కార్యదర్శి సలీం పాల్గొన్నారు.

కొట్టాల గ్రామంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- పాల్గొన్న నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి

కౌడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 22:

మండల పరిధిలోని కొట్టాల గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన వినాయకుడిని నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణేష్ నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించి ప్రజలందరికి ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలను, శాంతి సౌభాగ్యాలను ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు . ఈ కార్యక్రమంలో కొట్టాల గ్రామ సర్పంచ్ బాకీ సుమలత రవి, మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు సారా రామా గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ కుమార్ గుప్తా, పోల నవీన్ కుమార్, బిఆర్ఎస్

నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమ్మ పేరిట మొక్క.. భావితరాలకు ప్రాణవాయువు

- ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలి...
- శేఖాపూర్ గ్రామ సర్పంచ్ మొహమ్మద్ చేష్మొద్దీన్...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శేఖాపూర్ గ్రామ సర్పంచ్ మొహమ్మద్ చేష్మొద్దీన్ పిలుపునిచ్చారు. భావితరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువు అందించేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి నిర్దేశకత్వంలో 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమాన్ని శేఖాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ చేష్మొద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకార్థం లేదా గౌరవార్థం ఒక మొక్కను నాటి, దానిని బిడ్డలా సంరక్షించాలని కోరారు. మొక్కలను పెంచడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణంతో పాటు ప్రాణవాయువును అందించవచ్చని తెలిపారు. వన సంపద రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.విద్యార్థులు చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణను అలవర్చుకోవాలని, పాఠశాల ఆవరణలో నాటిన మొక్కల

సంరక్షణ బాధ్యతను ఉపాధ్యాయులు, విద్యార్థులు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విట్టల్, సంగయ్య, వెంకటేశం, గొట్టిగార్‌పల్లి, వార్డు సభ్యులు గౌటాటి శేఖర్ (చంటి), మరియం సైఫ్, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రంజోల్ ప్రభుత్వ పాఠశాలలో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమం

- విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో మొక్కలు నాటిన వైనం

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాను సింగ్ రాథోడ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాలని, పశువుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.

ఎల్ఈడీ వెలుగులతో మడిగి గ్రామం

- ప్రతి వీధిలో కాంతులు.. సర్పంచ్ హర్షద్ జామా పటేల్ చొరవ

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని మడిగి గ్రామంలో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటుతో రాత్రివేళ వెలుగులు విరజిమ్ముతున్నాయి. గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు సర్పంచ్ హర్షద్ జామా పటేల్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు పలు ప్రాంతాలు రాత్రివేళ కాంతులతో కనిపిస్తున్నాయి.గ్రామంలో చీకటి లేకుండా ప్రతి వీధి వెలుగులో ఉండాలనే ఉద్దేశంతో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. సాధారణ బల్బుల స్థానంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయడం వల్ల రాత్రివేళ ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తగ్గడంతో పాటు విద్యుత్ ఆదా అవుతుందని పేర్కొన్నారు.ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నామని హర్షద్ జామా పటేల్ తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

మిత్ర యూత్ ఆర్థిక సహాయం

మోత్కూర్, సెప్టెంబర్ 22,వెలుతురు :

ఇటీవల మరణించిన ఎడ్ల శేఖర్ కుటుంబానికి మంగళవారం నాడు మిత్ర యూత్ ఆధ్వర్యంలో 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించి ధైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ గౌరవ సలహాదారుడు పురుగుల వెంకన్న , అధ్యక్షుడు బత్తిని శ్రీశైలం, ఉపాధ్యక్షుడు తాడూరు నరేందర్ , ప్రధాన కార్యదర్శి పయ్యముల శ్రీనివాస్,కోశాధికారి ఏల నగేష్, ప్రచార కార్యదర్శులు ఎడ్ల నాగరాజు, ఇక్కిరి నాగరాజు, సభ్యులు కొయ్యలకారి వెంకన్న, గొడిశాల శ్రీను,మసురం వెంకన్న, కట్టెకోల మహేష్, కోయిలకారి నవీన్,పాల్గొన్నారు

జీవితానికి దిశానిర్దేశం.. భగవద్గీత

- కౌన్సిలర్ నామ స్రవంతి రవి కిరణ్...

జహీరాబాద్ వెలుతురు, సెప్టెంబర్ 22:

భగవద్గీత కేవలం ఆధ్యాత్మిక గ్రంథం మాత్రమే కాదని.. ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శకంగా నిలిచే మహోన్నత గ్రంథమని మున్సిపల్ కౌన్సిలర్ నామ స్రవంతి రవికిరణ్ అన్నారు. కష్టాలు, సమస్యలు ఎదురైనప్పుడు మనోధైర్యాన్ని కోల్పో కుండా ధర్మాన్ని అనుస రిస్తూ బాధ్యతలను నిర్వర్తించేందుకు గీతా బోధనలు ఎంతో దోహదపడతాయ ని పేర్కొన్నారు.రాచన్నపేట్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మంగళవారం పట్టణ మహిళలు శ్రీమద్భగవద్గీత సంపూర్ణ పారాయ ణం నిర్వహించారు. ఫలితంపై ఆందోళన చెంద కుండా మన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించాలన్న శ్రీకృష్ణుని సందేశం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణీయమని తెలిపారు.భగవద్గీతలోని జ్ఞానం మనలో ఆత్మవిశ్వాసం, సమభావం, క్రమశిక్షణ, సేవా భావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. రాచన్నపేట్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొని సంపూర్ణ గీతా పారాయణం చేయడం ద్వారా పట్టణంలో ఆధ్యాత్మిక వాతా వరణం నెలకొందన్నారు. మహిళ లు భగవద్గీతను చదివి అందు లోని మంచి విషయాల ను కుటుంబ సభ్యులు, పిల్లలకు తెలియజేయాలని సూచించారు. సద్భావన, నైతిక విలువలు మరింత పెంపొందుతాయని పేర్కొన్నారు. యువ భగవద్గీత సందేశాలను అర్థం చేసుకుని వాటిని జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. రాచన్నపేట్ గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ వినతి...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టి జె ఎ) జాతీయ అధ్యక్షులు శ్రీ లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరంపల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టి జె ఎ నాయకులు జిల్లా అడిషనల్ కలెక్టర్ టీ.ఎల్. సంగీత ను కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించారు. జిల్లాలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగు లోకి తీసుకువస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు సొంత ఇల్లు అనేది ఎంతోకాలంగా నెరవేరని ఆకాంక్షగా ఉందని తెలిపారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కల్పించాలి: సిద్ధిక్ అహ్మద్

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మహ్మద్ సిద్ధిక్ అహ్మద్ మాట్లాడుతూ... జర్నలిస్టులు తమ వృత్తి బాధ్యతల్లో భాగంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ నిరంతరం పని చేస్తున్నారని అన్నారు. అనేక మంది వర్కింగ్ జర్నలిస్టులకు సొంత ఇల్లు, ఇంటి స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.జిల్లాలో అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఇండ్ల స్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు.

ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి

టి జె ఎ రాష్ట్ర కార్యదర్శి ఖలీల్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను

అర్హులైన జర్నలిస్టులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు అంశాన్ని ప్రాధాన్యతతో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముజాహిద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరంపల్లి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. మహిపాల్ రెడ్డి, ఎం. అశోక్ బాబు, కార్యవర్గ సభ్యులు అహేద్ పటేల్, ఎం. చంద్రారెడ్డి, రామకృష్ణ, ఖలీలోద్దీన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా మల్లేశం

మునుగోడు సెప్టెంబర్ 22 (వెలుతురు):

మండల పరిధిలోని కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తలమల్ల మల్లేశం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ బి.చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,డీఈఓ సుశీందర్‌రావు, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, శంకర్ నాయక్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలకు గుర్తింపుగా పురస్కారం లభించింది.మల్లేశంను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

మున్సిపాలిటీ మొదటి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం

మోత్కూర్, సెప్టెంబర్ 22,వెలుతురు :

మంగళవారం నాడు మోత్కూరు ఫస్ట్ అంగన్వాడి సెంటర్లో పోషణ మాసంలో భాగంగా పోషణ మాసోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మోత్కూరు సీడీపీఓ నాజీ, సూపర్వైజర్ జ్యోతి హాజరయ్యారు .అంగన్వాడీలో ఇచ్చే బాలామృతం, పాలు, గుడ్లు తప్పనిసరిగా లబ్ధిదారులే తీసుకోవాలని చెప్పారు . సిడీపిఓ మాట్లాడుతూ పోషకవిలువతో కూడిన ఆహారం ప్రతి తల్లి తీసుకోవాలని అంగన్వాడిలో ప్రతి రోజు భోజనం చేయాలని బయటి ఆహారం తీసుకోకూడదని చెప్పారు.సూపర్వైజర్ మాట్లాడు తూ ప్రతి తల్లి తమ పిల్లలకు పోషక విలువలతో కూడిన కూడిన ఆహారం పెట్టాలని చెప్పారు.

అంగన్వాడీలో ఇచ్చే బాలామృతం, పాలు, గుడ్లు తప్పనిసరిగా లబ్ధిదారులే తీసుకోవాలని చెప్పారు .

కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత, అంగన్వాడి పరిధిలోని తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు

గణేశ్ నిమజ్జనాలు ప్రశాంతంగా.. సురక్షితంగా జరగాలి

- అధికారుల సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు
- స్టేషన్ల వారీగా నిమజ్జనాల పరిస్థితిపై సీపీ రమేశ్ సమీక్ష
- బందోబస్తుకు 465 మంది అదనపు పోలీసు సిబ్బంది

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబరు 22:
గణేశ్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేశ్ ఆదేశించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పోలీస్‌స్టేషన్ల వారీగా నిమజ్జనాల పరిస్థితి, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.

నిమజ్జనాల పరిస్థితిపై ఆరా

ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు ఎన్ని గణేశ్ విగ్రహాలు నిమజ్జనం పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని విగ్రహాలు నిమజ్జనం కావాల్సి ఉందనే వివరాలను సీపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ప్రజలు, గణేశ్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరా తీశారు. నిమజ్జన మార్గాల్లో ఎక్కడైనా ట్రాఫిక్ రద్దీ, వాహనాల పార్కింగ్ సమస్యలు, మార్గాల విషయంలో ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలపై క్షేత్రస్థాయి పరిస్థితిని అధికారులతో చర్చించారు.

రద్దీ నియంత్రణకు ముందస్తు చర్యలు

నిమజ్జన మార్గాల్లో రద్దీ ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీ సూచించారు. ప్రధాన కూడళ్లు, నిమజ్జన కేంద్రాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు, ట్రాఫిక్ విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. నిమజ్జన మార్గాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చోట సిబ్బందిని వెంటనే మోహరించాలని సూచించారు.

అన్ని శాఖలతో సమన్వయం

పోలీసులు, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, ఇతర సంబంధిత శాఖల మధ్య సమన్వయం కీలకమని సీపీ పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమాల్లో చిన్న సమస్య కూడా పెద్ద ఇబ్బందిగా మారకుండా అధికారులు ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని, నిమజ్జనాలు పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యం

నిమజ్జన ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని సీపీ స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో తోపులాటలు జరగకుండా బారికేడ్లు, పోలీసు సిబ్బంది మోహరింపు తదితర చర్యలను సమర్థంగా అమలు చేయాలని చెప్పారు. "గణేశ్ నిమజ్జనాలు భక్తిశ్రద్ధలతో పాటు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలి. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి. నిమజ్జన మార్గాల్లో రద్దీ ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. సమస్య తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలి" అని సీపీ డా. ఎం. రమేశ్ తెలిపారు.

బందోబస్తుకు 465 మంది అదనపు సిబ్బంది

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గణేశ్ నిమజ్జనాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు అదనపు పోలీసు బలగా లను రప్పించారు. ఇతర జిల్లాలు, పోలీసు యూనిట్ల నుంచి రెండు దశల్లో మొత్తం 465 మంది అదనపు సిబ్బందిని బందోబస్తుకు వినియోగిస్తున్నారు. తొలి దశలో 189 మంది, రెండో దశలో 276 మంది సిబ్బంది సైబరాబాద్‌కు చేరుకున్నారు.ఈ అదనపు బలగాల్లో 5 మంది ఏసీపీలు, 6 మంది సీఐలు/రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, 18 మంది ఎస్ఐలు/ఆర్ఎస్ఐలు, 99 మంది ఏఎస్ఐ లు/హెడ్ కానిస్టేబుళ్లు, సుమారు 250 మంది పోలీసు కానిస్టేబుళ్లు, 11 మంది మహిళా కానిస్టేబుళ్లు, 74 మంది హోం గార్డులు ఉన్నారు. జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలతో పాటు టీజీఎస్‌పీ, పీటీసీ వరంగల్, మల్టీ-జోన్–2 నుంచి ఈ అదనపు బలగాలను రప్పించారు.

నిమజ్జన మార్గాలు, కేంద్రాల్లో మోహరింపు

అదనపు పోలీసు బలగాలను నిమజ్జన మార్గాలు, నిమజ్జన కేంద్రాలు, ప్రధాన కూడళ్ల వద్ద మోహరించారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు వీరిని వినియోగిస్తున్నారు. నిమజ్జన కార్యక్రమాలు పూర్తయ్యే వరకు బందోబస్తు, ట్రాఫిక్ నిర్వ హణ, ప్రజల భద్రతపై నిరంతర నిఘా కొనసాగించనున్నారు.

పోలీసులకు ప్రజలు సహకరించాలి

నిమజ్జనానికి వెళ్లే భక్తులు పోలీసుల సూచనలు, ట్రాఫిక్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సీపీ కోరారు. వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపివేయాలని, నిమజ్జన ప్రాంతాల్లో తోపులాటకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని పోలీసు సిబ్బందిని సంప్రదించాలని, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తయ్యేందుకు పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు.నిమజ్జనాలు పూర్తయ్యే వరకు సమన్వయం, అప్రమత్తత, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సీపీ స్పష్టం చేశారు.సమీక్ష సమావేశంలో సీఎంసీ కమిషనర్ సృజన, జాయింట్ సీపీ సన్రీత్ సింగ్, శేరిలింగంపల్లి డీసీపీ చింతమనేని శ్రీనివాసరావు, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత తక్షణ కర్తవ్యం

- రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కృషి చేస్తాం
- ప్రెస్ మీట్ లో ప్రకటించిన జస్టిస్ చంద్రకుమార్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:
వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్య వేదిక ULD ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్య వేదిక ఆద్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ (కన్వీనర్, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్య వేదిక) మాట్లాడారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో, రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీలు, ప్రజాతంత్ర, సామాజిక లౌకిక శక్తుల ఏకీకరణ, ఐక్యత అత్యంత అవశ్యకమని అన్నారు. దేశంలో ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర సమస్యలలో మునిగి ఉన్నారని అన్నారు. దేశ ప్రజల మంచి కోసం, ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్య వేదిక కృషి చేయనున్నదని తెలిపారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించిన ప్రథమ సదస్సు విజయవంతంగా జరిగిందని, ఆ సదస్సు విజయవంతం కోసం కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రెస్ మీట్ సందర్భంగా వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్య వేదిక భవిష్యత్ కార్యాచరణను జస్టిస్ చంద్రకుమార్ ప్రకటించారు. దీనిలో భాగంగా వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు ఐక్యత యొక్క ఆవశ్యకత వివరిస్తూ అక్టోబర్ మాసంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో, ప్రధాన కేంద్రాల్లో సదస్సులు, సమావేశాలు మరియు వివిధ రూపాలలో కార్యక్రమాలు నిరహిస్తున్నామని తెలిపారు. అన్ని కమ్యూనిస్టు పార్టీల వారు ప్రజా ఉద్యమాల ఉమ్మడి కార్యాచరణ ఏర్పాటుకు సమన్వయ

కమిటీల ఏర్పాటు కు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల మీద ఉద్యమించే వారు,ఆ సమస్యలను మిగిలిన పార్టీలు, శక్తుల వారితో సమన్వయం చేసుకునేలా, ప్రజా ఉద్యమాలకు, ఆందోళనలకు ప్రత్యక్ష మద్దతు ఇవ్వడం కోసం కృషి చేస్తామని తెలిపారు.మరియు వివిధ పార్టీలకు అనుబంధంగా ఉన్న కార్మిక, విద్యార్థి, యువజన, రైతు, మహిళా మరియు ఇతర ప్రజాసంఘాల ఉమ్మడి కార్యక్రమాల కొరకు , ఉమ్మడి ఉద్యమాలకు సమన్వయ కమిటీల ఏర్పాటు చేయాలని ఆయా పార్టీలను విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగులు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏమి చేయాలో సూచిస్తూ, వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల పరిరక్షణ కమిటీలను, నిరుద్యోగ సంఘాలను సమన్వయం చేయనున్నట్లు తెలిపారు. మరియు వివిధ ప్రజా ఉద్యమాల ,హక్కుల ఉద్యమాల సందర్భాలలో ప్రభుత్వాలు అముకు చేస్తున్న అక్రమ అరెస్టులను, అక్రమ కేసులను ఎదుర్కొనేందుకు హక్కుల పరిరక్షణ కమిటీల ఏర్పాటు సమన్వయానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్య వేదిక నాయకులు ప్రొఫెసర్ వెంకట దాస్, బొజ్జా బిక్షమయ్య, కోలా జనార్ధన్, డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలలకే 80 శాతం ఫీజులు చెల్లించాలని విద్యార్థులు, తల్లిదండ్రులపై ఒత్తిడి చేయడం సరికాదు

- అనుమతులు లేని కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి
- ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ వసుంధర దేవికి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:
జూనియర్ కళాశాలలు ప్రారంభమై కేవలం మూడు నెలలు మాత్రమే అవుతున్నప్పటికీ విద్యార్థులు, తల్లిదండ్రులపై 80 శాతం ఫీజులు వెంటనే చెల్లించాలని ఒత్తిడి చేస్తూ వేధిస్తున్న కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ శ్రీమతి వసుంధర దేవి గారిని కలిసి వినతిపత్రం అందజే శారు.అనుమతులు, నిబంధనలకు విరుద్ధంగా

నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలను గుర్తించి, వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కళాశాలలు ప్రారంభమై కొద్దికాలమే అయినప్పటికీ మొత్తం ఫీజులో అధిక శాతం చెల్లించాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేయడం వల్ల మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బం దులకు గురవుతున్నాయని జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం,తల్లిదండ్రులపై ఒత్తిడి చేయడం నిలిపివేయాలని అన్నారు.అదే విధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కార్పొరేట్ జూనియర్ కళాశాలలను అధికారులు తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వాటి గుర్తింపును రద్దు చేయాలని ఆయన కోరారు.విద్యార్థుల విద్యా హక్కులను, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు.

బీజేపీ పోరాటం వల్లే చింతకుంట కెనాల్‌కు నీటి విడుదల

- కాంగ్రెస్ తీరుపై బీజేపీ విమర్శలు

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 22:
కరీంనగర్‌లోని చింతకుంట కెనాల్ వద్ద వినాయక చవితి నిమజ్జన కార్యక్రమం కోసం ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ శ్రేణులు మరియు హిందూ సంఘాలు చేపట్టిన ధర్నా పోరాటం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి నీటిని విడుదల చేసిందని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి గుంజేటి శివకుమార్ స్పష్టం చేశారు. కొత్తపల్లి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్‌లో ఏళ్లుగా జరుగుతున్న వినాయక నిమజ్జన ప్రాంతమైన చింతకుంటను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, పోలీస్ కమిషనర్లతో కలిసి సందర్శించి, నీటిని విడుదల చేయాలని అధికారులను కోరారని గుర్తుచేశారు. నిమజ్జనానికి కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నప్పటికీ అధికారులు నీరు విడుదల చేయకపోవడాన్ని తప్పుపడుతూ, హిందూ సంఘాలు మరియు బీజేపీ కార్యకర్తలు సోమవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారన్నారు. ఈ ప్రజా పోరాట ఫలితంగానే ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని తెలిపారు. బీజేపీ సాధించిన ఈ విజయానికి వస్తున్న మైలేజీని ఓర్వలేకనే స్థానిక కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ మరియు కాంగ్రెస్ నాయకులు వచ్చి "మా వల్లనే జరిగిందని" గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు హిందువుల పండుగలను చిన్నచూపు చూశాయని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ కార్పొరేషన్ మేయర్ బాధ్యతలు చేపట్టాక రెట్టింపు నిధులతో, మరింత

ఉత్సాహంతో ఉత్సవ ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. ఎల్లప్పుడూ హిందువులకు అండగా నిలిచేది బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరు హరీష్, కొత్తపల్లి మండల అధ్యక్షులు కుంట తిరుపతి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస నాయక్, ఓబీసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచకొండ కొమురయ్య, జిల్లా నాయకులు జిట్టవేణి రేణు, శ్రీనివాస్ నాయక్, బుస అనిల్ కుమార్, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలానగర్‌లో మూడో రోజూ కొనసాగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ఉప్పల్, సెప్టెంబర్ 22 (వెలుతురు):
నాచారం సర్కిల్ మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ కాలనీ సంక్షేమ భవనం హాల్లో రేషన్ షాపు నంబర్లు 3302076, 3302223ల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మూడో రోజూ ఉత్సాహంగా జరిగింది. సివిల్ సప్లై ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ పర్యవేక్షణలో షాప్ డీలర్ మల్లేష్ గౌడ్ లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో హాజరైన కాలనీవాసులు, స్థానిక లబ్ధిదారులు తమ స్మార్ట్ రేషన్ కార్డులను అందుకున్నారు. కార్డుల అందజేతలో ఎలాంటి ఇబ్బందులు

తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

అశోక్ నగర్ లో ఘనంగా అన్నప్రసాద వితరణ..

- ఘనంగా కార్పొరేటర్ ఉమారాణి జన్మదిన వేడుకలు
- ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ కోలగాని శ్రీనివాస్..

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 22:
కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రోజున అన్నప్రసాద వితరణ చేపట్టారు. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు.

కార్పొరేటర్ ఉమారాణి జన్మదిన వేడుకలు

అన్నప్రసాద వితరణ కార్యక్రమం అనంతరం డివిజన్ కార్పొరేటర్ ఉమారాణి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు .ఈ జన్మదిన వేడుకల్లో మేయర్ శ్రీనివాస్ ప్రత్యేకంగా పాల్గొని, కేక్ కట్ చే యించి, . కార్పొరేటర్ ఉమారాణికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

అలుగునూర్లో గణనాధులను దర్శించుకున్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

- ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మేయర్

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 22:
కరీంనగర్ పట్టణం 8వ డివిజన్ అలుగునూరులో కొలువుదీరిన గణనాధులను మంగళవారం రాత్రి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ దర్శించుకున్నారు. అల్గునూరులోని కౌండిన్య యూత్, విశ్వామిత్ర యూత్, మహాలక్ష్మి కి గణపతి యూత్, లిటిల్ స్టార్స్ యూత్, మున్నూరుకాపు సంఘం, శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ ల ఆధ్వర్యంలో అల్గునూరులోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వినాయకులను మేయర్ కోలగాని శ్రీనివాస్ దర్శించి, వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాల ని వినాయకుడిని మేయర్ ప్రార్థించారు ..ఈ పవిత్ర వేడుకలో భాగంగా ఆయా ప్రాంతాల నిర్వాహకులు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్‌ను సాదరంగా ఆహ్వానించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలుగునూరులో ని ఆయా ప్రాంతాల నిర్వాహకులతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధిబొంతల కళ్యాణ్ చంద్ర, బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సుగు ర్తి జగదీశ్వర చారి , బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ , ఓదెలు, బిజెపికంటెస్టెంట్ కార్పొరే టర్ తోర్తి సంతోష్ , వెల్పుల నరేష్ ముంజా ప్ర శాంత్ బుర్ర నరేష్ ముంజా ప్రవీణ్ ,కార్లే వినయ్ కత్తి రాకేష్, బుర్ర మహేందర్ ముంజా లక్ష్మణ్ , ముంజా అనిల్ , ముంజా రాకేష్ బైరి రాజు, బాతిని అభి బుర్ర కళ్యాణ్, ముంజా సాయి, పల్లవి బుర్ర సురేందర్ బాతిని శ్రావణ్ కుమార్, కత్తి హరీష్ బాతిని సందీప్ , శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ సభ్యులు:

ప్రశాంత్, చిందం అంజి, సంతోష్ కుమార్, సాయికుమార్, అక్షయ్ కుమార్, కొత్తూరి శ్రీనివాస్, చిందం మనోహర్, తిరుపతి పెండ్యాల నాగరాజు, పెండ్యాల సాయి, చిందం సాయి, ఐతం గణేష్, ఐతం నందన్, కృష్ణ, స్వానిక్ కుమార్, ప్రీతం, వరాల సాయి వంశీ, రామ్ చరణ్, సాయి హర్షిత్, మనోహర్, విద్యాధరన్, వెంకటేష్, సాయి లికిత్, రాజీవ్ పటేల్ శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ కమిటీ బాధ్యులుసల్ల రాజయ్య, సిరిపురం శ్రీనివాస్,రాజిరెడ్డి,సుధాకర్ రెడ్డి, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' అవగాహన ప్రోగ్రాం....

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 22:
మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి జయప్రద ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత, మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్, చైల్డ్ హెల్ప్‌లైన్ సుందరగిరి సాయికిరణ్ గౌడ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.డ్రగ్స్ , మత్తు పదార్థాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, కుటుంబంపై, భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాల గురించి వివరంగా వివరించారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.సోషల్ మీడియాను అత్యంత జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని హెచ్చరిం చారు. వ్యక్తిగత వివరాలు, ఫోటోలు లేదా ఇతర సమాచారాన్ని ఎవరికీ ఇవ్వకూడదని తెలిపారు.సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానాస్పద సందేశాలు, లింకులు మరియు వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులను సులభంగా నమ్మవద్దని, ఏదైనా

అనుమానాస్పద పరిస్థితి ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.మొత్తంగా, విద్యార్థులు డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, పూర్తి ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు టీ-షర్టుల పంపిణీ

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ చేయూత

కేసముద్రం, వెలుతురు సెప్టెంబర్ 22:
గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ సూచించారు. ఉత్సవాల సందర్భంగా కేసముద్రం గ్రామంలోని శ్రీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు ఆయన గురువారం స్వంత ఖర్చులతో 40 టీ-షర్టులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...

పండుగల నిర్వహణలో యువత భాగస్వామ్యం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఉత్సవాలు విజయవంతం కావడానికి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సేవా స్ఫూర్తిని చాటిన జర్నలిస్టుల రక్తదాన శిబిరం

- బండారు యాదగిరి జన్మదినం సందర్భంగా భారీగా తరలివచ్చిన జర్నలిస్టులు
- అభినందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు

సంగారెడ్డి వెలుతురు సెప్టెంబర్ 22:
తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ-IJU) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డి ఐబీలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. సంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జెడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్ తదితరులు రక్తదాన శిబిరం నిర్వహణను అభినందించారు.ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సంఘం నిరంతరం పని చేస్తోందన్నారు. గ్రామీణ జర్నలిస్టుల బస్‌పాస్‌లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్ మార్గనిర్దేశంలో శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు ఫైసల్ మాట్లాడుతూ సంగారెడ్డితో పాటు పటాన్‌చెరు, జహీరాబాద్, సదాశివపేట, ఆందోల్, హత్నూర, నారాయణఖేడ్ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు తరలివచ్చారని పేర్కొన్నారు. వార్తా సేకరణతో పాటు సామాజిక సేవలోనూ జర్నలిస్టులు ముందుండాలని అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ శ్రీహరి, బీజేపీ సీనియర్ నేత జగన్ యాదగిరిని శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనాథ్, మల్లేష్, కిషోర్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉలువల రాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, చిన్న మధ్యతరహా పత్రికల సంఘం అధ్యక్షుడు సిద్ధిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్, కోశాధికారి

లక్ష్మణ్, సిరి దినపత్రిక సీఈవో శివశంకరరావు, రథసారథి దినపత్రిక సీఈవో సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.సదాశివపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు హాజీ, పటాన్‌చెరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరసింహ, ప్రధాన కార్యదర్శి యాదగిరి, పుల్కల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యుడు శివన్న జైన్, ఇర్షన్, జరా సంఘం మహేష్‌తో పాటు కొంపల్లి విద్యాసాగర్, మ్యాడమ్ రాధాకిషన్, పుల్లూరి ప్రకాష్, కుందారం రాజయ్య, మనోహర్, ఆమెటి మహేందర్, దాచేపల్లి రవీందర్, పుర్ర రాములు, జోగన్న గారి యాదగిరి, సాహితీ స్కూల్ రవికుమార్ బుస్సా శ్రీనివాస్, రాచర్ల ప్రసాద్, కె.చంద్రశేఖర్, మాణిక్ ప్రభు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆమెటి కృష్ణ, సదాశివపేట జయరాములు గుప్తా పాల్గొన్నారు. రాష్ట్ర యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షు డు కూన వేణు యాదగిరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవడంతో పాటు ఉద్యోగ అవకాశాలు త్వరగా లభిస్తాయి: మంత్రి పొన్నం ప్రభాకర్

- రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిద్దిపేట జిల్లా జట్టు సిద్ధం
- కబడ్డీ క్రీడాకారులకు జెర్సీలు అందజేసి అభినందించిన మంత్రి

హుస్నాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:
హుస్నాబాద్‌లో గత పది రోజులుగా శిక్షణ పొందుతున్న సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టును రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం అభినందించారు.ఈ నెల 26వ తేదీ నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టు హుస్నాబాద్‌లో గత పది రోజులుగా ప్రత్యేక శిక్షణ పొందుతోంది.రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి, వారికి జట్టు జెర్సీలను అందజేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి సిద్దిపేట జిల్లాకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు కూడా యువత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత

శిఖరాలకు చేరుకోవడంతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను త్వరగా సాధించేందుకు క్రీడా ప్రతిభ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని మంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. సిద్దిపేట జిల్లా జట్టు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

గిగ్ వర్కర్ కొండల్‌రెడ్డికి అండగా ప్రభుత్వం

- సీఎంఆర్ఎఫ్ చెక్ అందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 22:
గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ కొండల్‌రెడ్డి చికిత్సకు ప్రభుత్వం అండగా నిలిచింది. క్యాన్సర్‌తో బాధపడుతున్న కొండల్‌రెడ్డికి రూ.2,77,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తన చేతుల మీదుగా అందజేశారు. గత 9 సంవత్సరాలుగా ఉబర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కొండల్‌రెడ్డి అనారోగ్యం కారణంగా ప్రస్తుతం పనిచేయలేని పరిస్థితిలో ఉన్నారు. దీంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కొండల్‌రెడ్డికి పాఠశాలకు వెళ్లే ఇద్దరు కుమార్తెలు ఉండగా, కుటుంబానికి ఆయనే ఏకైక ఆదాయ వనరుగా ఉన్నారు. ఈ పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం తక్షణమే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించిందని మంత్రి తెలిపారు.కొండల్‌రెడ్డికి పంజాగుట్టలోని

నిమ్స్ ఆసుపత్రిలో సంపూర్ణ చికిత్స అందించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ తెలిపారు. కొండల్‌రెడ్డి చికిత్సకు ప్రభుత్వం అండగా నిలవడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కష్ట సమయంలో తమకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామికి కొండల్ రెడ్డి కుటుంబం ధన్యవాదాలు తెలిపింది.

నల్గొండ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్ది బెస్ట్ కార్పోరేషన్ అవార్డు అందుకుంటాం

- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ వెలుతురు సెప్టెంబర్ 22:
నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని సౌకర్యాలు కల్పించి స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడమే కాక బెస్ట్ కార్పోరేషన్ అవార్డు కూడా అందుకుంటామని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయం ఇందిరాభవన్ వద్ద నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పరిశుభ్రతకు సంబంధించి కోటి 1 లక్ష రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన రెండు వెట్టింగ్ మెషిన్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇటీవల నల్గొండ కార్పొరేషన్ స్వచ్ఛ అవార్డు అందుకుందని, నూతనంగా ఏర్పాటైన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రజలకు అన్ని రకాల సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతున్నదని, ముఖ్యంగా 24 గంటలు తాగునీరు అందించేందుకు 83 కోట్ల రూపాయలతో టెండర్లు కూడా పిలవడం జరిగిందన్నారు. నల్గొండ కార్పొరేషన్లో ఎస్ డి ఎఫ్ నిధులతో 63 కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని, అలాగే తక్కిన డివిజన్లలో కూడా రోడ్లతో పాటు, డ్రైన్లు నిర్మిస్తామని, 6 నెలల్లో ఎస్టిపి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. నల్గొండ కార్పొరేషన్ కు అన్ని రకాల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేసి ఉత్తమ కార్పోరేషన్ అవార్డు కూడా తీసుకుంటామనే నమ్మకం తనకున్నట్లు మంత్రి తెలిపారు. నల్గొండ కార్పొరేషన్ పరిధిలో 900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టామని, అలాగే డ్రైనేజీ ,ఎస్ టి పి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ,ఆర్ అండ్ బి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ప్రశాంత వాతావరణంలో గణేశ్ నిమజ్జనం నిర్వహించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

- హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన
- భద్రత, లైటింగ్, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి
- నిమజ్జన ప్రాంతాల్లో రక్షణ సిబ్బంది, ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి

హుస్నాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై సెప్టెంబర్ 23న నిర్వహించనున్న గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీటి వసతి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదకర పరిస్థితులు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, ఈతగాళ్లు, రక్షణ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.రాత్రివేళల్లో కూడా నిమజ్జన కార్యక్రమాలు జరిగే అవకాశం ఉన్నందున తగినంత లైటింగ్, భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లు

సెప్టెంబర్ 23న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవాల ఆధ్వర్యంలో నిర్వహించే నిమజ్జనంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు.నిమజ్జన ఏర్పాట్లపై నిన్న ఇరిగేషన్ శాఖ మంత్రి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి శాంతిభద్రతలు, పోలీస్ బందోబస్తు, నీటి లభ్యత, పారిశుద్ధ్యం, రక్షణ చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో జరిగే గణేశ్ నిమజ్జన కార్యక్రమాలకు కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు.రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ గణేశ్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు.గత నెలలో జరిగిన బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు కూడా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారని, అదే ఆకాంక్షతో గణేశ్ ఉత్సవాల సందర్భంగా ప్రజలు ప్రార్థిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.
ప్రజలందరూ భక్తిపారవశ్యంతో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గణేశ్ నిమజ్జన వేడుకలను విజయవంతంగా నిర్వహించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నాం

హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువుకు కాకతీయుల కాలం నాటి చారిత్రక ప్రాధాన్యత ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎల్లమ్మ చెరువు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తాను ఎన్నికైన అనంతరం అభివృద్ధి పనులను ప్రారంభించామని చెప్పారు.ఇప్పటికే ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులు ముగింపు దశకు చేరుకున్నాయని, త్వరలోనే గౌరవ రాష్ట్ర పెద్దలను తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిగిలిన చిన్నచిన్న పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు.ఎల్లమ్మ చెరువు కట్టపై జరుగుతున్న సుందరీకరణ పనులతో పాటు చెరువులో ఏర్పాటు చేస్తున్న గ్లాస్ బ్రిడ్జి పనులను మంత్రి పరిశీలించారు.ఎల్లమ్మ చెరువు ప్రాంతానికి ప్రజలు, పర్యాటకులు సులభంగా చేరుకునేలా రహదారి సౌకర్యాలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. పల్లె చెరువు నుంచి ఎల్లమ్మ చెరువు వరకు రహదారి అభివృద్ధితో పాటు అవసరమైన ప్రాంతాల్లో నాలుగు లైన్ల రహదారి అభివృద్ధికి అనుమతులు తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనబేరి స్టాచ్యూ నుంచి నాగన్నమ్మ దారి వరకు రహదారి అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. హుస్నాబాద్ పట్టణంలోని పోచమ్మ గుడి, ఎల్లమ్మ గుడి ప్రాంతాలను కూడా మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.

హుస్నాబాద్ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

హుస్నాబాద్ పట్టణంలో ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు కూరగాయల మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్, చిల్డ్రన్స్ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్, అర్బన్ పార్క్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని మంత్రి తెలిపారు.కొత్త చెరువు, పల్లె చెరువు అభివృద్ధితో పాటు పట్టణ ప్రజల శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, పర్యాటక అభివృద్ధి, శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించ డమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

బీసీ మహిళలకు 1.19 లక్షల కుట్టు మిషన్లు

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బీసీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు.బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో 1.19 లక్షల కుట్టు మిషన్లను 100 శాతం

సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తుల గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. అర్హత కలిగిన మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు.ఎంపిక ప్రక్రియలో అర్హతతో పాటు మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు, కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు కుట్టు మిషన్లు ఉపయోగపడతాయని తెలిపారు.బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల ద్వారా ఆయా వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఎంపిక, మంజూరు ప్రక్రియలను కూడా వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.సంక్షేమంతో పాటు విద్య, ఉపాధి, వ్యవసాయం, మౌలిక వసతులు, అభివృద్ధి వంటి అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి , వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్కిల్ యూనివర్సిటీలో గ్లోబల్ సమ్మిట్-2026కు విస్తృత ఏర్పాట్లు

- అక్టోబర్ 31లోగా సమ్మిట్‌కు అవసరమైన అన్ని పనులు పూర్తి చేస్తాం
- శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 22:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచన మేరకు తెలంగాణ రైజింగ్ – ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను ఫ్యూచర్ సిటీలోని స్కిల్ యూనివర్సిటీ ప్రాంగణంలోనే నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సమ్మిట్ నిర్వహణకు సంబంధించి యూనివ ర్సిటీలో జరుగుతున్న పనులపై అధికారులు, కాంట్రాక్టర్లతో మంత్రి మంగళవారం సమీక్ష నిర్వహించారు.అవసరమైన మెటీరియల్, మ్యాన్‌పవర్ నియామకం, పనుల పురోగతి అంశాలపై సమగ్రంగా సమీక్షించి షెడ్యూల్ ఖరారు చేసినట్లు చెప్పారు. సమ్మిట్‌కు అవస రమైన అన్ని మౌలిక వసతుల పనులతో పాటు రోడ్లు, డ్రైనేజీలు, తదితర పనులను అక్టోబర్ 31లోగా పూర్తి చేసి సమ్మిట్ టీమ్‌కు అప్పగి స్తామని మంత్రి తెలిపారు. సమ్మిట్ నిర్వహణకు ముందు ఈవెంట్ మేనేజ్‌మెంట్ బృందానికి అవసరమైన సమయం ఉండేలా పనులను ముందుగానే పూర్తి చేస్తున్నట్లు తెలి పారు. సమ్మిట్ కోసం 6 సెమినార్ హాళ్లను సిద్ధం చేస్తున్నామని, వీటితో పాటు మూడు పెద్ద హాళ్లు, మరో 10 చిన్న హాళ్లను కూడా సిద్ధం చేస్తున్నామని మంత్రి చెప్పారు. సమ్మిట్‌లో నిర్వహించే వివిధ సమావేశాలు, సెమినార్లు, ఇతర కార్యక్రమాలకు అనుగుణంగా ఈ హాళ్లను వినియోగించనున్నట్లు తెలిపారు.గ్లోబల్ సమ్మి ట్ కోసం చేసే ఏర్పాట్లు, నిర్మించే మౌలిక వసతులు సమ్మిట్ అనంతరం కూడా ఉపయోగ పడేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. సమ్మిట్ పూర్తయిన అనంతరం ఈ భవనాలు, మౌలిక వసతులను స్కిల్ యూనివ ర్సిటీకి అప్పగిస్తామని మంత్రి తెలిపారు.54 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కిల్ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. యూనివర్సిటీ భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా సమ్మిట్ కోసం చేపడుతున్న పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. యూని వర్సిటీలో బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్, డైనింగ్ హాల్ తదితర మౌలిక వసతుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వీటిని వేగంగా పూర్తి చేసి వచ్చే ఫిబ్రవరి నాటికి స్కిల్ యూనివ ర్సిటీలో కార్యకలాపాలను ప్రారంభిం చేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు.

టామ్‌కామ్ ఆధ్వర్యంలో కొడంగల్‌లో
ఉచిత జర్మన్ భాషా శిక్షణ కేంద్రం ప్రారంభం

- 100 మంది నర్సింగ్ అభ్యర్థుల నమోదు
- భాషా శిక్షణ నుంచి ప్లేస్‌మెంట్ వరకు పూర్తి సహకారం
- శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

కొడంగల్, వెలుతురు సెప్టెంబర్ 22:

విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు తెలంగాణ యువతకు అవసరమైన నైపుణ్యాలు, విదేశీ భాషల్లో శిక్షణ అందిం చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని శక్తి, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు.మంత్రి వివేక్ ఆదేశాలతో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOM-COM) కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఉచిత జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి సుమారు 100 మంది నర్సులు, నర్సింగ్ అభ్యర్థులు ఆసక్తి చూపి నమోదు చేసుకోగా, వారికి అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందించారు.విదేశీ ఉద్యోగాల కోసం అభ్యర్థులకు భాషా శిక్షణతో పాటు సర్టిఫికేషన్, అక్కడి సంస్థలతో అనుసంధానం, ఉద్యోగ నియామకం వరకు పూర్తి స్థాయి సేవలు అందించేలా టామ్‌కామ్ కార్యాచరణ రూపొందిస్తోందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.తెలంగాణలోనే తొలి టెలీ జర్మన్ భాషా పరీక్షా కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం ద్వారా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన జర్మన్ భాషా పరీక్షలను రాష్ట్ర అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. విదేశీ ఉపాధి అవకాశాలకు అనుగుణంగా వివిధ విద్యా, వృత్తిపరమైన నేపథ్యాలకు చెందిన అభ్యర్థులకు జర్మన్, జపనీస్ తదితర విదేశీ భాషల్లో శిక్షణ అందించేందుకు చర్యలు కొనసాగు తున్నాయని మంత్రి తెలిపారు .విదేశీ భాషా శిక్షణ, విదేశీ ఉద్యోగ అవకాశాలపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు టామ్‌కామ్‌ను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని, ఇతర సమాచారం పొందాలని ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్, టామ్‌కామ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ. కాంతి వెస్లీ, ఐఏఎస్ తెలిపారు.

దళితులు, గిరిజనులకు భరోసా

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి సమీక్షించారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుతో పాటు చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళీ నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రమంగా అయిదేండ్లలో ఎస్సీ ఎస్టీలపై అట్రాసిటీ కేసులు తగ్గుముఖం పట్టాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమో దవుతున్నాయని నివేదించారు. అక్కడ పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరముందని తెలిపారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీల మీటింగ్ లు క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం కింద బాధితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలన్నారు. అట్రాసిటీ ఘటనల్లో బాధితుల పట్ల ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించాలని, వారికి సకాలంలో నష్టపరిహారం, సహాయం, పునరావాసం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఇటీవల షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడలో నర్సుపై హత్యాచారం కేసులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించి, బాధిత కుటుబాలకు సత్వర న్యాయం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంలో వారికి తగినంత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటినుంచో సొంత బిడ్డల్లా ఆదరించిందని, అందుకే పల్లెపల్లెనా ఇప్పటికీ ఇందిరమ్మను తలుచుకుంటున్నారని చెప్పారు. పేదలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు పట్టాలు అందించిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీదని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తు న్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ జనాభా దాదాపు 16 శాతం ఉంటే.. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో 31 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీలే ఉన్నారన్నారు. ఎస్టీల జనాభా 10 శాతం ఉంటే, వారికి 17 శాతం ఇండ్లను మంజూరు చేశామని వివరించారు. రాష్ట్రంలోని 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు అల్పాహారం అందిస్తు న్నామని తెలిపారు. తెలంగాణలో 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల దళితులు, గిరిజనులు, ఆదివాసీలు సహా పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనం అందుతోందన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందన్నారు. చదువు ఒక్కటే జీవితాలను మారుస్తుందని.. విద్యతోనే సమాజంలో అసమానతలకు, అణిచివేత రుగ్మతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పిల్లలను చదువుతో పాటు క్రీడలవైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం మీది. మీ సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచే స్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు...
- దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది
- సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరమ్మను వారు ఇప్పటికీ మరిచి పోలేదు
- 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీది
- ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుంది
- బడ్జెట్ లో జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నాం
- ప్రభుత్వం ఈ వర్గాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోంది
- ఇందిరమ్మ ఇండ్లల్లో 31 శాతం లబ్ధిదారులు దళితులే
- ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం
- రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నాం
- రాష్ట్రంలో 3 కోట్ల 48 లక్షల మందికి తెలంగాణలో సన్న బియ్యం అందిస్తున్నాం
- సన్న బియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందించగ లుగుతున్నాం
- దళితులు, గిరిజనులు,ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం
- అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోంది

- బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్ తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ లో విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా
- చదువొక్కటే జీవితాలను మారుస్తుంది..
- అట్టడుగు వర్గాలను చదువు వైపు నడి పించకపోతే సమస్య పరిష్కారం కాదు
- పిల్లల్ని చదువు వైపు, క్రీడలవైపు ప్రోత్సహించండి
- రాజకీయాలకి అతీతంగా ఈ వర్గాల అభివృద్ధి చేసుకుందాం
- ఈ ప్రభుత్వం మీది.. మీకోసం పనిచేస్తుంది

కొత్తపేటలో 33 అడుగుల బాపూజీ విగ్రహ ప్రారంభోత్సవానికి సీఎం ఆహ్వానం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

చేనేత సహకార రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని నాయకులు కోరారు.వినతి పత్రంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. అందులో పేర్కొన్న అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

ప్రధానంగా కోరిన అంశాలు

- 15 నెలలుగా పెండింగ్‌లో ఉన్న తిఫ్ట్ ఫండ్ ప్రభుత్వ వాటా నిధులను విడుదల చేయాలి.
- రాష్ట్రవ్యాప్తంగా చేనేత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 18,005 మంది చేనేత కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలి.
- చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ బకాయిలను మాఫీ చేయాలి.
- పెండింగ్‌లో ఉన్న నేతన్న భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి.
- 60 సంవత్సరాలు పైబడి మరణించిన చేనేత కార్మికుల పెండింగ్ భీమా మొత్తాలను వెంటనే చెల్లించాలి.
- చేనేత సహకార సంఘాల్లో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి.
- చేనేత కార్మికులకు బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణాలు ఇప్పించాలి.
- పెండింగ్‌లో ఉన్న జియో ట్యాగ్‌లను వెంటనే మంజూరు చేయాలి.
- 50 సంవత్సరాలు పైబడిన జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి పెన్షన్ ఇవ్వాలి. కుటుంబాన్ని కాకుండా వ్యక్తిని యూనిట్‌గా పరిగణించాలని కోరారు.
- అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి గుర్తింపు కార్డులు జారీ చేయాలి.
- చేనేత కార్మికులకు అందించే ముద్రా రుణాల సబ్సిడీని 50 శాతానికి పెంచాలి.
- గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, గ్రేటర్ కార్పొరేషన్లలో నిర్వహించే గ్రామసభల్లో చేనేత సహకార సంఘాల అధ్యక్షులకు ప్రాతినిధ్యం కల్పించాలి.
- నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ మంజూరు చేయాలి.
- గతంలో ప్రభుత్వం చేనేత సహకార సంఘాల నుంచి వస్త్రాలు కొనుగోలు చేసినప్పుడు అమలు చేసిన 20 శాతం రిబేట్ పథకాన్ని పునరుద్ధరించాలి.
- నూలు, రంగులు, రసాయనాలు, చేనేత వస్త్రాలపై ఉన్న జీఎస్టీని తొలగించాలని కోరారు.
- సహకార సంఘాలకు టెస్కో చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.

ఈ సమస్యల పరిష్కారం ద్వారా రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు ఆర్థికంగా ఊరట కలగడంతో

పాటు, వేలాది మంది చేనేత కార్మికులకు ఉపాధి, సంక్షేమ ప్రయోజనాలు అందుతాయని పద్మశాలి నాయకులు పేర్కొన్నారు.పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే ఈరావతి అనిల్‌కుమార్, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకటరమణ,

అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్, ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, టీపీఎస్ ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్, టీపీఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గుంతక రూప, ఏపీపీఎస్ మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతల, ఏపీపీఎస్ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు పుట్ట పాండురంగయ్య, దసరా మేళ కమిటీ చైర్మన్ కొకుంట్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలు మార్చేది గురువులే

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది
- ప్రజా ప్రభుత్వంలో 12వేల టీచర్ నియామకాలు చేపట్టాం
- ప్రభుత్వ స్కూల్స్ అభివృద్ధి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువమంది చదివేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి
- ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ వెలుతురు సెప్టెంబర్ 22:

విద్యార్థుల జీవితాలు మార్చేది గురువులేనని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని,గత సంవత్సరములతో పోలిస్తే ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల నమోదు శాతం 10 శాతం తగ్గగా, నల్గొండ జిల్లాలో మాత్రం 9% పెరిగిందని,ఇది జిల్లా ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా మెరుగైన విద్యను అందిస్తున్నప్పటికీ చాలామంది విద్యార్థులు ప్రైవేట్ కు వెళ్తున్నారని, ప్రైవేటు పాఠశాలల్లో బట్టి విధానం, ఇంగ్లీష్ మీడియం వంటివి ప్రభావం చూపిస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు ప్రైవేట్ పట్ల మొగ్గు చూపడం పై అందరు ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ,తెలంగాణ పబ్లిక్ స్కూల్ ల ఏర్పాటు చేస్తున్నామని, నల్గొండలో 200 కోట్ల రూపాయలతో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు 50 శాతం పూర్తయ్యాయని మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 12,000 మంది టీచర్లను కొత్తగా నియమించిందని, అవసరమైతే మరికొంత మందిని నియమిస్తామని ,ఉపాధ్యాయులు పిల్లలకు విద్యను అందించడంతోపాటు, వారికి ఆరోగ్యం, జీవిత లక్ష్యాలు నేర్పించాలని మంత్రి సూచించారు. పదవ తరగతి తర్వాత ఇంటర్ విద్యలో ఎక్కువమంది ఫెయిల్ అవుతున్నారని దీనిపై దృష్టి సారించాలని, అలాగే మధ్యలోనే బడి మానేసేవారి వివరాలను సేకరించి అందుకు గల కారణాలను విశ్లేషించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఒకప్పుడు పుస్తకం ద్వారా మాత్రమే విద్యార్థులకు అన్ని అంశాలు బోధించే అవకాశం ఉండేదని, ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు, ఇంటర్నెట్ విద్యను అందించడంతోపాటు, విద్యార్థులు చెడిపోయేందుకు కూడా దోహదపడుతున్నాయని, ఈ పరిస్థితుల్లో విద్యార్థులు సక్రమ మార్గంలో విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఎక్కువగా ఉందన్నారు. అందువల్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులలో వారి ప్రతిభ, పురోగతి, ఇతర అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో విద్యార్థుల సంఖ్య 2000 పెరిగిందని ,విద్యాభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, ఆన్లైన్లో విద్యను అభ్యసించడం వంటివి

చేస్తున్నామని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ల ద్వారా మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని, సమాజంలో గురువుకు ఇచ్చిన స్థానాన్ని అర్థం చేసుకొని విద్యను అందించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు .రాష్ట్ర ముఖ్యమంత్రి నకిరేకల్ సందర్శన సందర్భంగా సెప్టెంబర్ 5 న నిర్వహించవలసిన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ విద్యార్థుల మార్కులు, రిజల్ట్స్ కాకుండా వారికి విలువలు ,గౌరవం నేర్పించాలని ,పిల్లలు సామాజిక మాధ్యమాల ద్వారా చెడు మార్గాన పయనించకుండా టీచర్లు, తల్లిదండ్రులు నైతిక విలువలు పెంపొందించాలన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ చదువుతో విద్యార్థుల జీవితాలు మారతాయని, చదువు విద్యార్థుల జీవితానికి వెలుగునిస్తుందని, ఉపాధ్యాయులు అకుంఠిత దీక్షతో పనిచేసి వారి అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు.మరో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ రాష్ట్రపతిగా సేవలు అందించి చివరి శ్వాస వరకు ఉపాధ్యాయుడుగా కృషి చేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ను ఈ

సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఉపాధ్యాయులు వారి వృత్తికి పునరంకితం కావాలన్నారు. నల్గొండ మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో గురువులకు గొప్ప స్థానం ఉందని, విద్యార్థులకు దిశా, నిర్దేశం చేసేది, విలువలు నేర్పేది, దేశ అభివృద్ధిని పెంపొందించడంలో గురువుల బాధ్యత ఎంతో ఉందన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు సమర్పించిన తన నివేదికలో ఈ సంవత్సరం జిల్లాల్లో తొమ్మిది శాతం విద్యార్థులు నమోదు పెరిగిందని, జిల్లాలోని ఉపాధ్యాయులు పాఠశాల పని గంటలకు అదనంగా గంటన్నర పనిచేస్తున్నారని చెప్పారు. డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,కార్పొరేటర్ గుమ్మల జానకి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

హైదరాబాద్ లో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:

హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. భారీ వర్షాల పరిస్థితిపై జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్లతో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.నగరంలోని వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద జీహెచ్ఎంసీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీస్, ట్రాఫిక్ తదితర అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఒకవైపు గణేశ్ నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, మరోవైపు భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. వాటర్ లాగింగ్ లేకుండా చూడడంతో పాటు ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీస్, ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు.ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు, వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన ప్రాంతాల్లో వెంటనే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని

సూచించారు. ప్రజలు కూడా అత్యవసరం కాని ప్రయాణాలను వీలైనంత వరకు వాయిదా వేసుకుని, వర్షాల పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో భారీ వర్షాలపై పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు.

మిల్లర్లపై దాడులను నిలిపివేసి చర్చలు జరపాలి

- రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండమీది గోవిందరావు

సూర్యాపేట,లుతురు సెప్టెంబర్ 22:

రైస్ మిల్లర్లపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక దాడులను వెంటనే నిలిపివేసి, మిల్లర్లతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండమీది గోవిందరావు, కార్యదర్శి నరసింహారావు డిమాండ్ చేశారు.రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎంఆర్ ఒప్పందాన్ని ఇరుపక్షాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా రూపొందించాలని కోరారు.టెస్ట్ మిల్లింగ్ ద్వారా ఔట్‌టర్న్ రేషియోను ఖరీఫ్, రబీ పంటలకు వేర్వేరుగా నిర్ధారించాలని, క్వింటాల్ ధాన్యానికి

బిల్లింగ్ చార్జీని రూ.150కి పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. 2014 నుంచి రావాల్సిన సివిల్ సప్లైస్ మిల్లింగ్, ట్రాన్స్‌పోర్ట్, డ్రైయేజ్ చార్జీలను చెల్లించాలని, 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీని మాఫీ చేయాలని విజ్ఞప్తి

వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు
- చైర్‌పర్సన్ నివేదిత లక్షాధి, కమిషనర్ హన్మంత రెడ్డి

సూర్యాపేట, వెలుతురు సెప్టెంబర్ 22:

వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి తెలిపారు. బుధవారం (23-09-2026) నిర్వహించనున్న నిమజ్జన కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.నిమజ్జనం కోసం చెరువు కట్టపై మూడు భారీ క్రేన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల భద్రత కోసం లైటింగ్, భారీ కేడింగ్‌తో పాటు అనౌన్స్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమజ్జన వాహనాలు సులభంగా రాకపోకలు సాగించేలా ప్రధాన రహదారులపై ఉన్న గుంతలను గ్రావెల్, డస్ట్‌తో పూడ్చి రహదారులను సరిచేస్తున్నట్లు చెప్పారు.భక్తుల సౌకర్యార్థం ప్రధాన కూడళ్లలో తాగునీటి వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన వాహనాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను ఇప్పటికే తొలగించినట్లు పేర్కొన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు పూజా సామగ్రిని చెరువులో వేయకుండా, చెరువు కట్టపై మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన సిబ్బందికి అందజేయాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమం నిర్వహణ కోసం మున్సిపా లిటీ నుంచి మొత్తం 332 మంది సిబ్బందిని నియ

మించినట్లు చైర్‌పర్సన్, కమిషనర్ తెలిపారు. ప్రజలు మున్సిపాలిటీకి సహకరిస్తూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని కోరారు.ఏర్పాట్లను మున్సిపల్ ఈఈ ఎం. కిరణ్, డీఈ ప్రణయ్‌రెడ్డి, ఏఈ తిరుమలయ్య, ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, జూనియర్ అసిస్టెంట్లు ఎం.డి. గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, సయ్యద్ సమ్మి పర్యవేక్షిస్తున్నారు.

మూసి నీటిని విడుదల చేయాలి

- కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా
- అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

సూర్యాపేట, వెలుతురు సెప్టెంబర్ 22:

మూసి ప్రాజెక్టు పరిధిలోని తూముల కింద సాగు చేసిన వరి పొలాలకు వెంటనే నీటిని విడుదల చేయాలని కోరుతూ రైతులు మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ హరి సింగ్‌కు వినతిపత్రం అందజేశారు .సూర్యాపేట మండలంలోని తాళ్లకాంపాడు, పెన్‌పహాడ్ మండలంలోని సింగిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ.. మూసి ప్రాజెక్టు పరిధిలోని 36, 37, 38, 40 తూముల కింద సుమారు 300 ఎకరాల్లో వరి సాగు చేశామని తెలిపారు. అయితే మూసి నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది సకాలంలో వర్షాలు

కురవకపోవడంతో ఎల్‌నినో ప్రభావంతో కుంటలు, చెరువుల్లో నీరు లేక తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. మూసి సాగునీటిని కొన్ని రోజులు విడుదల చేసి, అనంతరం అర్ధాంతరంగా నిలిపివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వరి సాగు చేశామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి మూసి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు కోరారు.కార్యక్రమంలో రైతులు ఎలక సైదులు, కాసర్ల లింగారెడ్డి, బి. సీతారాములు, యానాల సత్యం, పేర్ల లింగయ్య, జి. ఎలమంచయ్య, కె. నరస య్య, జి. గణేష్, జి. శివ, ఎం. మహేష్, జి. సతీష్, కొమ్మ సైదులు, పేర్ల చిన్న వెంకన్న, గుండాల రాంబాబు, గుండాల లింగయ్య, కొమ్మ లింగయ్య, పేర్ల మల్లయ్య, పి. లింగయ్య, కె. గోపయ్య, నామ రవి, జి. సైదులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 26 వరకు భారీ వర్షాలు!

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 22:

బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారింది. దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రస్తుతం తీవ్ర వాయుగుండం పూరీకి సుమారు 310 కి.మీ, కళింగపట్నానికి 390 కి.మీ, విశాఖపట్నానికి 470 కి.మీ దూరంలో కేంద్రీకృతమైనట్లు అధికారులు తెలిపారు. ఇది క్రమంగా వాయవ్య దిశగా కదులుతూ బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము మధ్య విశాఖపట్నం-గోపాలపూర్ మధ్య తీరం దాటే అవకాశమున్నదని అంచనా వేశారు. వాయుగుండం ప్రభావంతో మూడు రోజులు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని హెచ్చరించారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు.తెలంగాణ వార్తలు బుధవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని అధికారులు

అంచనా వేశారు. కుమ్రం భీం-ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, నల్లగొండ, సూర్యాపేట, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని తెలిపారు. దీంతో ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేశారు.

మట్టపల్లి కృష్ణా నది వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

- నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ నరసింహ

మఠంపల్లి, వెలుతురు సెప్టెంబర్ 22:

బుధవారం జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాలను పురస్కరించుకుని మఠంపల్లి మండలం మట్టపల్లి కృష్ణా నది వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ సంబంధిత పోలీసు, ఇతర శాఖల అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. నిమజ్జనానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలు, భక్తులు, వాహనాలు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జన ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, వాహనాల ప్రవేశం, నిష్క్రమణ మార్గాలను క్రమబద్ధీకరించాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాలను నిర్ణీత మార్గాల్లోనే అనుమతిస్తూ భక్తుల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్‌ను నియంత్రించాలని తెలిపారు.

భద్రతకు ప్రాధాన్యం

కృష్ణా నది వద్ద నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నది పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. భక్తులు నీటిలోకి వెళ్లకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జన ప్రదేశంలో బారికేడింగ్, లైటింగ్, భద్రతా సిబ్బంది, అత్యవసర సేవలు, వైద్య సహాయం, రక్షణ చర్యలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు. భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో సహకరించాలని, నది వద్ద ప్రమాదకరంగా వ్యవహరించకుండా

జాగ్రత్తలు పాటించాలని కోరారు. గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. ఎస్పీ వెంట ఆర్డీఓ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ చరమందరాజు, స్థానిక తహసీల్దార్, ఎస్ఐ ప్రవీణ్, స్థానిక అధికారులు, మట్టపల్లి సర్పంచ్, మత్స్యశాఖ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

सत्यमेव जयते
GOVERNMENT OF INDIA

KVIC
Khadi and Village Industries Commission
Ministry of Micro, Small & Medium Enterprises
Government of India

Khadi for a Self-Reliant India

150 YEARS OF CELEBRATING THE MAHATMA

KVIC NGO PROGRAMS
LAST DATE: 6 OCTOBER 2026

An Opportunity to Partner for Rural Development & Social Impact

Invitation for Expression of Interest (EOI)

Khadi and Village Industries Commission (KVIC) invites proposals from eligible and interested NGOs for Implementation of Skill Development Programs in Khadi and Village Industries Sector in all States and UTs of India.

Eligible Applicants
Registered NGOs with relevant experience

Proposal Submission
Submit proposals as per EOI guidelines

Support
List of courses and other details available on KVIC website

Details & Downloads
https://www.kvic.gov.in/kvicres/tender.php

Queries
Mail to: cb.kvic@gov.in

Key Highlights

- Skill development training in Khadi & Village Industries
- Support for rural entrepreneurship
- Promotes self-employment and sustainable livelihoods
- Opportunity for NGOs to contribute to nation building
- Aligned with Atmanirbhar Bharat and Viksit Bharat

Rural Skills Stronger India

LAST DATE FOR SUBMISSION
6 OCTOBER 2026

Don't Miss This Opportunity! Partner with KVIC for Sustainable Rural Development.

Empower Rural Communities | Create Livelihoods | Strengthen NGOs | Build a Self-Reliant India

"Empowered Rural India Stronger India"

Skills today.
Sustainable tomorrow.

S9 CONSULTING
— TRUTH AND SERVICE —
Consulting | Training | Strategy | Social Impact

K. A. KUMAR
Founder & Lead Consultant
+91 98491 94366
s9consulting@gmail.com
https://www.s9consulting.in
SAI NILAYAM, 10-14-84, Plot no 84 Bharatnagar, Opp: Requelford International School Arch, Rampally (V), Keesara (M), Medchal-Malkajgiri Dist, Telangana - 501 301, India

OUR SERVICES
- Soft Skills Training
- Career Counseling
- Rural Development Programs
- Sales & Marketing Induction
- Care, NIC & LIC Insurances
- e-Literacy & e-Governance
- R.W.A & N.G.O Services
- Student Project Management
- Banking & Financial Programs
- Social Service Campaigns

TRUTH | SERVICE | IMPACT

TRUTH GUIDES. SERVICE DRIVES. **IMPACT** LASTS.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com